

# యాదాద్రి ఆలయంలో ఊంజల్ సేవ

యాదగిరిగుట్ట,ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

యాదాద్రి ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభువులకు ఆస్థానపరంగా పూజించి సాయంత్రం వేళ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఊంజల్

2లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 33

సహర్

ఉ॥ 04 : 39




నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 08, ఏప్రిల్ 2023 16 పేజీలు






# ఆరోగ్య భారత్ దిశగా

**బీబీనగర్ ఎయిమ్స్‌తో మరో అడుగు**

**నేడు బీబీనగర్ ఎయిమ్స్‌ను వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోడీ**

బీబీనగర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో గల ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(ఎయిమ్స్) భవన సముదాయ నిర్మాణ పనులకు శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్‌గా భూమిపూజ నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ నేడు హైద్రాబాద్‌లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించనున్నారు. ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొ॥వికాస్ బాటియా 'ప్రభాతవార్త' ప్రతినిధితో మాట్లాడుతూ భవిష్యత్తులో తెలంగాణకు తలమానికంగా మారనున్న ఎయిమ్స్ ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 26 బహుళ అంతస్తులు నిర్మాణాలు, ప్రధాన మంత్రి స్వస్థ్య సురక్ష యోజన పథకం ద్వారా దేశంలోని ప్రజలందరికీ ప్రాంతీయ అసమానతలు లేని సరసమన విశ్వాసనీయమైన నాణ్యమైన వైద్య విద్య కోసం సౌకర్యాలను

2లో...



2 లో..

# 125 గజాల లోపు స్థలానికి ఉచిత క్రమబద్ధీకరణ

**క్రమబద్ధీకరణకు దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 30 వరకు గడువు**

నడిగూడెం, ప్రభాతవార్త : స్థలాల క్రమబద్ధీకరణ కోసం ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. ఇందులో భాగంగా మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. అసైన్డ్, అర్బన్ సీలింగ్ ల్యాండ్స్, అభ్యంతరాలు లేని ఇతర ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలో ఉంచుకున్న వారికి క్రమబద్ధీకరణ ద్వారా హక్కులు కల్పించనున్నారు. 125 చదరపు గజాల లోపు స్థలాలను పేదలకు ఉచితంగా క్రమబద్ధీకరించనుంది. అంత కంటే ఎక్కువ విస్తీర్ణం ఉంటే మార్కెట్ ధర ప్రకారం క్రమబద్ధీకరిస్తారు. ఇందుకు గాను ప్రభుత్వం పలు నియమ నిబంధనలు రూపొందించింది.






# మిర్యాలగూడలో సీఎంఆర్ఎఫ్.. మాఫియా!

**4ఏళ్లలో నాలుగుసార్లు పేర్లు మార్చుకున్న వైద్యశాల..**

**అదమరిచి అనుమతులిచ్చిన వైద్యశాఖాధికారులు**

మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మిర్యాలగూడలో అక్రమ వైద్య వ్యాపారానికి కేరాఫ్‌గా మారింది. తాజాగా మిర్యాలగూడ డాక్టర్స్ కాలనీలోని మహేష్ మల్టీస్పెషాలిటీ అసుపత్రి నిర్వాహకులు ఏకంగా నకిలీ సిఎంఆర్ఎఫ్ బిల్లులను స్పష్టించగా.. ముఖ్యమంత్రి సహాయనిధి అధికారి ఫిర్యాదు మేరకు హైద్రాబాద్‌లోని సిసిఎస్‌లో కేసు నమోదు కాగా అలస్యంగా వెలుగు చూసింది. సూర్యాపేట జిల్లా జాన్‌పహాడ్‌కు చెందిన బి.లక్ష్మి, బి.జ్యోతి, మంగళదుబ్బతండాకు చెందిన దీరావత్ నరేష్‌లకు సదరు అసుపత్రిలో వైద్య చేయించుకున్నట్లు అందుకుగాను సిఎం సహాయనిధికి నకిలీ బిల్లులు సృష్టించి

2 లో..



2లో...

# విధి నిర్వహణలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి

చింతలపాలెం ఏప్రిల్ 7 ప్రభాతవార్త

పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ప్రజలకు ఉత్తమమైన సేవలను అందించి పోలీస్‌శాఖ పేరు ప్రతిష్టలను పెంచాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను సందర్శిం చారు. ముందుగా సిబ్బందితో కవాతు నిర్వహించి సిబ్బంది యూనిఫామ్‌ను, కిట్టు సామాగ్రిని తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న కేసుల

# ఆరోగ్య భారత్ దిశగా

**(మొదటి పేజీ తరువాయి..)**

పెంపొందించడమే ప్రధాన మంత్రి స్వస్థ్య సురక్ష యోజన పథకం ముఖ్య లక్ష్యమన్నారు. పిఎంఎస్ఎస్ పథకం ద్వారా ఇప్పటి వరకు 22 కొత్త ఎయిమ్స్‌ల ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు తెలిపారు. వీటిలో 15 ఎయిమ్స్‌లు 2014లో నుంచి ఆమోదించబడినట్లు తెలిపారు. ఈ 15 ఎయిమ్స్‌లు కార్యకలాపాలు ప్రారంభించేందుకు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ 201 ఎకరాల స్థలంలో రూ.1362.95 కోట్లు కేటాయించనున్నారు. 750 పడకలతో హాస్పిటల్ కాంప్లెక్స్ 100 సీట్లతో మెడికల్ కాలేజ్, 60 సీట్లతో నర్సింగ్ కాలేజ్, 30 పడకలతో ఆయుష్ బ్లాక్ రెసిడెన్షియల్ ఉన్నట్లు ఆయన తెలిపారు. సిబ్బంది వసతి యూజీ, పీజీ విద్యార్థులకు హాస్టల్ వసతి, నైట్ షెల్టర్, గెస్ట్ హౌజ్, ఆడిటోరియం, కమ్యూనిటీ సెంటర్ తదితరాల నిర్మాణాలు జరవనున్నారు. కార్డియాలజీ, న్యూరాలజీ, ఎండో క్రీనాలజీ, నెఫ్రాలజీ, రేడియాలజీ, 17 సూపర్ స్పెషాలిటీలల్లో అధిక నాణ్యత గల సేవలను అందిస్తుందన్నారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్‌కు ముందస్తు చికిత్సను కూడా అందిస్తుందని తెలిపారు. ఇంటెన్సీ కేర్ యూనిట్ ఎమర్జెన్సీ యూనిట్ 16 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు డయాగ్నస్టిక్ లాబరేటరీ బ్లడ్ బ్యాంకు, ఫార్మసీ తది రాలు కలిగి ఉంటాయన్నారు. ఎయిమ్స్ సంస్థ కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్ర మాల ద్వారా సుదూర ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల్లోని వెనుకబడిన జనాభాకు తెరువవుతుందని తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్ తెలంగాణ ప్రజలకు వారి ఇంటి వద్దకే సమగ్ర నాణ్యమైన సంపూర్ణమైన తృతీయ సంరక్షణ ఆరోగ్య సేవలను అందించడంలో ఒక ముఖ్యమైన మైలురాయని తెలిపారు. ఎయి మ్స్ భవన నిర్మాణ శైలిని సూపర్ ప్రజెంటేషన్ ద్వారా విలేకర్లకు వివరిం చారు. ఎయిమ్స్‌తో పాటు అయూష్ భవనాన్ని కూడా నిర్మిస్తున్నామన్నారు.



హెల్త్‌పతితో పాటు ఆయుష్మాన్ వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

**బీబీనగర్ ఎయిమ్స్‌తో తెలంగాణకు ప్రయోజనం : ట్విట్టర్‌లో ప్రధాని మోడీ**

బీబీనగర్ ఎయిమ్స్‌లో మౌళిక సదుపాయాల కల్పన తెలంగాణకు ప్రయోజనం చేకూరుస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ తన ట్విట్టర్ ఖాతాలో పేర్కొన్నారు. ఆరోగ్య భారతదేశాన్ని సృష్టించేందుకు తాము చేస్తున్న ప్రయత్నాలు మరింత ముమ్మరం కావడానికి దోహదపడుతుందన్నారు.

**అత్యాధునిక వైద్యం వసతుల కల్పన..**

బీబీనగర్ ఎయిమ్స్‌లో ఆధునిక వైద్యంతో పాటు మౌళిక సవతుల కల్పన కోసం 750పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్య కళాశాల అనుబంధ సంస్థలను ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవడుతున్నాయి. తెలంగాణలోని పక్క జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల ప్రజలకు సైతం అత్యాధునిక వైద్యం అందుబాటులోకి రానున్నది. విద్యార్థుల కోసం బహుళ అంతస్తులు ఏర్పాటు చేస్తున్నారు. భవనాల ఏర్పాటుతో పాటు పరిసర ప్రాంతాలు పచ్చదనంగా ఉడటం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నారు. బ్యాంకు సేవలు పోస్ట్ ఆఫీస్ సేవలు ఇలా ప్రతిదీ అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు ఎయిమ్స్ అధికారులు సమాయత్తమౌతున్నారు. ఏది ఏమైనా బీబీనగర్ ఎయిమ్స్ పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరుపుకుని అత్యున్నతంగా ఎయిమ్స్ రూపొందడం జరుగుతుందనడంలో ఆశ్చర్యం లేదు.

# మిర్యాలగూడలో సిఎంఆర్ఎఫ్ మాఫియా..!

**(మొదటి పేజీ తరువాయి..)**

దరఖాస్తు చేసుకున్నారు. దీంతో సిఎంఆర్ఎఫ్ కార్యాలయం నుండి ఒక్కొక్కరికి రూ.1.50.000 చొప్పున ముగ్గురికి మొత్తం నాలుగు లక్షల 50వేల రూపాయలు విడుదల చేసింది. నకిలీ బిల్లులపై సిపిఎస్ పోలీసులు ఐపిసి 420,468,471,120(బి)రెడ్‌విత్ 34 సెక్షన్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇదే ఆసుపత్రి నిర్వాహకులు గతంలో పలుమార్లు పేర్లు మార్చి సిఎంఆర్ఎఫ్ నిధులు స్వాహా చేసినప్పటికీ అప్పట్లో అది వెలుగు చూడకపోవడంతో ప్రస్తుతం మహేష్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిగా చెల్లామణి అవుతున్న వైద్యశాల నుండి ముఖ్యమంత్రి సహాయనిధి పొందేందుకు దొంగ బిల్లులు సృష్టించి నిధులు స్వాహా చేసినట్లు అధికారులు గుర్తించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కేసా రవి ఆసుపత్రిలో తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. గతంలోనూ మిర్యాలగూడలో సిఎంఆర్ఎఫ్‌పై అక్రమాలు వెలుగు చూడగా పలు ఆసుపత్రులను బ్లాక్ చేసిన సంగతి తెలిసిందే.

# యాదాద్రి ఆలయంలో అమ్మవారికి ఊంజల్‌సేవా

**(మొదటి పేజీ తరువాయి..)**

సేవోత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకీపై అలంకృతమైన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి, డోలు, మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. నూతనంగా చేపట్టిన అద్దాల మండపంలో అమ్మవారికి ఊంజల్ సేవా మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 125 గజాల లోపు స్థలానికి ఉచిత క్రమబద్ధీకరణ

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ నిబంధనలకు లోబడే స్థలాలను క్రమబద్ధీకరించనుంది. 2 జూన్, 2014లోపు సదరు స్థలాల్లో నివాసం ఏర్పాటు చేసుకుని ఉండాలనే నిబంధనను సవరించింది. 2020, జూన్ 2లోపు ఆ ఆక్రమిత స్థలాల వారు వారి ఆధీనంలో ఉన్నట్లు ఆధారాలు ఉండాలి. ఈ మేరకు ప్రభుత్వం మార్చి 17న కొత్త జీవో జారీ చేసింది. జీవో 29 ప్రకారం మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునేందుకు పోర్టల్‌ను తెరిచింది. జీవో 58, 59 పోర్టల్‌లను తెరవడంతో దరఖాస్తుల స్వీకరణ షురూ అయింది. ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు మరో అవకాశం ఇవ్వడంతో ఉపయోగించుకునే పనిలో నిమగ్నమయ్యారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎక్కడైతే ప్రభుత్వ స్థలాలు వారి ఆక్రమణలో ఉన్నాయో వారు వివరాలను తెలుసుకుని అందుకు అనుగుణంగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ నెల 30 వరకు దరఖాస్తులు చేసుకునే గడువుగా ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. గతంలో స్థలాల క్రమబద్ధీకరణకు సరైన ఆధారాలు లేని దరఖాస్తులు చేసుకున్నారు. కొందరి దరఖాస్తులను తిరస్కరించారు. అలా తిరస్కరించబడిన వారు ప్రస్తుతం సరైన ఆధారాలతో ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. 125 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని నివాసం ఉంటూ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు, జీవో 58 ప్రకారం ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తారు. 2020, జూన్ 2లోపు నివాసం ఉన్న వారికే క్రమబద్ధీకరణ అవకాశం ఉంటుందని అధికారులు అంటున్నారు. 126 నుండి 250 గజాల స్థలం కలిగిన వారు రిజిస్ట్రేషన్‌కు అయ్యే ధరలో 50 శాతం చెల్లించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. 251 నుండి 500 గజాల స్థలంలోపు అయితే 75 శాతం చెల్లించాలి. 500 గజాల స్థలం పైబడి ఉంటే 100 శాతం రిజిస్ట్రేషన్ ధర చెల్లించాల్సి ఉంటుంది. సింగరేణి గనులు ఉన్న ప్రాంతాల్లో సైతం ఆక్రమణకు గురైన స్థలాల క్రమబద్ధీకరణకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ నియమ నిబంధనలు రూపొందించింది. ప్రభుత్వ ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించడంతో ఎక్కువ శాతం దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. ఇప్పటికే మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ ఊపందుకుంది. పోర్టల్‌లు కూడా తెరుచుకోవడంతో ఇబ్బంది లేకుండా పోయింది. ఈ విషయమై సంబంధిత అధికారులు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచిస్తున్నారు.

# విధి నిర్వహణలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌నందు ఫంక్షనల్ వర్టికల్ అమలు జరుగుతున్న విధానం గురించి, తదితర అంశాల గురించి పరిశీలించారు. స్టేషన్‌లో పోలీస్ సిబ్బంది సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తేవాలని, సిబ్బంది సంక్షేమానికి అన్ని వేళలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలను అందించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సిసి టివి కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, అపరిచితుల గురించి సమాచారాన్ని సేకరించే విధంగా ప్రజలతో అనుసంధానం కలిగి ఉండాలని కోరారు. ఆయన వెంట కోదాడ డీఎస్‌పి వెంకటేశ్వర‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డి సిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ నరసింహ, కోదాడ రూరల్ సిఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ కృష్ణారెడ్డి, రవీందర్, సిబ్బంది ఉన్నారు.

# బమ్మెరలో బౌద్ధ, జైన ఆనవాళ్లు..

**పాలకుర్తి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**

బమ్మెర గ్రామం అతి ప్రాచీనమైన, నాగరికత పొడవునా ప్రాముఖ్యం గల గ్రామంగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుందని చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి అన్నారు. బమ్మెర గ్రామాన్ని పరిశోధించి శిలాయుగ సంస్కృతితోపాటు బౌద్ధ, జైన చారిత్రక ఆధారాలను గుర్తించారు. బమ్మెర గ్రామంలో బీ.సి.ఏ 5వేల సంవత్సరాల కిందటి ఆదిమానవులు జీవించినట్లు తెలుస్తుందని, బమ్మెర చెరువు మత్తడిపైభాగంలో విశాలమైన పరుబండపై అనేక సంఖ్యలో గ్రూప్స్ ఉన్నాయన్నారు. ముడిరూపంలో ఉన్న శిలలను పగులగొట్టి చేతిలో ఇమిడేంత పరిమాణంలోకి తెస్తారని, వీటిని రాతిపనిముట్లుగా తయారు చేసుకునే క్రమంలో పదును పెట్టుకోవడం, నునుపుగా తయారు చేసుకోవడానికి పూనుకున్నప్పుడు శిలల ఉపరితలంపై పదేపదే రాకడంవల్ల లోతైన బద్దులు ఏర్పడుతాయని ఆయన తెలిపారు. పురావస్తు పరిభాషలో వీటిని గ్రూప్స్ అంటారని, ఆ కాలంలో సాగుచేసిన పొలాలు వరుపు బండపక్కన ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించబడిందన్నారు. దంచడానికి, నూరడానికి ఉపయోగపడే ఒక రాతిపని ముట్టు ఇక్కడ లభించిందని, ఈ గుట్టనుంచి ఆదిమానవులు శిలను తొలచిపెద్దపెద్ద సమాధులు నిర్మించారని, శివాలయం, పోతన సమాధి, పోతన నీరుతోడిన బావి పరిసరాలలో గతంలో ఉండే సమాధులన్నీ సాగులో భాగంగా కనుమరుగైనవన్నారు. బమ్మెర గడి నుంచిచెరువు వైపుకు వెళ్లే తోవలో ఇంటి గోడలకు నవీనుసుల యొక్క బృహత్ శిలాయుగం నాటి ఎరుపురంగు కుండ పెంకులు ఉన్నాయన్నారు. శివాలయం ముందు మూడు నిలువురాళ్లు ఉన్నాయని, ఇవి బృహత్ శిలాయుగానికి చెందినవన్నారు. చెరువుగట్టునే కమ్మరివాడ ఉందని, అనంత కాలంలో శాతవాహనుల కాలం నాటి బౌద్ధ ఆయకస్తంభం శకలాలు కొనుగొనబడ్డాయని వీటిని ప్రసిద్ధ చరిత్ర పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి ప్రాథమికంగా ధ్రువీకరించారన్నారు. బమ్మెర సమీప గ్రామంలో ఉన్న గూడూరులోబౌద్ధ స్థూపం ఉన్నట్లు గతంలో ఇదే పరిశోధకుడు తెలియచేశారన్నారు. బమ్మెరలోని శివాలయం చాళుక్యుల కాలం నాటిదని తెలుస్తుందని, 16స్తంభాలతో నిర్మించిన దేవాలయం ఇది అని, దక్షిణముఖ ద్వారం కాలదని, ఆలయంపై భాగంలో చాళుక్యులనాటి గ్రానైట్ శిలతో కూడిన నంది విగ్రహం ఉందన్నారు. నందికి కింద వేదిక కూడా నిర్మించబడిందని, ఆలయంపై భాగంలోకి చేర్చడంలో ఉద్దేశం ఏమిటో తెలియదన్నారు. చెరువు మత్తడి పరువు బండపై బలపం రాయికి చెందిన భైరవి శిల్పం జైన యక్షిని శిల్పం పక్క పక్కనే ఉన్నాయని, ఈ విగ్రహాలు అరుదైనవన్నారు. భైరవిశిల్పం దిగంబరంగా ఉందని, పాలిండ్లు కిందకి జారి ఉన్నాయి. ఇదే పరిశోధకుడు గతంలో కాజీపేట రైల్వేస్టేషన్ పరిసరాలలో భైరవి శిల్పం వెలుగులోకి తెచ్చారన్నారు. జైన యక్షిని శిల్పం యవ్వనం సౌందర్యంతో ఉన్నదని, తలభాగం పూర్తిగా ధ్వసమైందన్నారు. అనేక ఆభరణాలతో పాటు పాలిండ్ల మధ్యనుంచి ఒకహారం చెక్కబడిందని, గతంలో పరిశోధకుడు రెడ్డిరత్నాకర్‌రెడ్డి లింగాలగణపురం మండలం నేలపోగుల గ్రామంలో జైన యక్షిణి శిల్పాలను పత్రికా ముఖంగా ప్రకటించారు. స్మారక మందిరం అనుకుని ప్రాచీన వైష్ణవ ఆలయం ఉన్నట్లు తెలుస్తుందని, ఎనిమిది అడుగుల ఎత్తైన ద్వారం ఉంది. లలాట బింబంగా తిరునామం ఉంది. సీతారామచంద్రులు పాదాలబద్దఉంది, ద్వారం ముందు అళ్వారు విగ్రహంఉందని, ఈ చారిత్రక ఆధారాలను బట్టి పోతన కాలంనాటికే శివాలయం రామాలయం ఉన్నట్లు తెలుస్తుందన్నారు.

# దేశ సంపదను ధనుకులకు దోచిపెడుతున్న ఘనుడు మోడీ : ఎమ్మెల్యే

**సంగెం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**

దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్న ఘనుడు మోడీ అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల నియోజకవర్గం సంగెం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుల ముఖ్యకార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో గీసుకొండ మండలపరిధిలో నిర్వహించిన సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ ధనిక సంస్థలకు దోచిపెడుతుందని, నిరుపేద వర్గాలను మోసం చేస్తుందని దేశంలోని సామాన్య కుటుంబాలపై భారం మోపిన ఏకైక ప్రధానమంత్రి నరేంద్రమోడీ అని ఆయన దుయ్యబట్టారు. అభివృద్ధి దిశగా ముందుకు దూసుకెళ్తున్న తెలంగాణ రాష్ట్రంపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్‌పార్టీకి మూలబలాలు కార్యకర్తలేనని, రాబయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయభేరి మోగించడానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా సిద్దంగా ఉండాలని పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని, ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, ప్రతిపక్షాల బూటకపు విమర్శలను తిప్పికొట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కసజుగుత్త రమాగోపాల్, వాసం రజిత సాంబయ్య, గుగులోతు మంగ్యానాయక్, వరంగల్ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రంగరాజు నర్సింహస్వామి, సంగెం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గుండేటి బాబు, మండల నాయకులు రంగరాజు శ్యాంసుందర్, రంగరాజు అశోక్, వసంధన్‌రాజ్, బత్తుల బక్కయ్య, హింగె చిరంజీవి ఇటికాల లక్ష్మణ్‌రావు, రంగరాజు రవికాంత్, బత్తుల శ్రీనివాస్‌యాదవ్, అప్పెనాగర్జున శర్మ, యాంసాని వెంకటేశ్వర్లు, మేకల అనిల్, బానోసాంప్లానాయక్, బి.మోహన్‌నాయక్, మోడెం వేణుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

### ఆత్మ గౌరవానికి ప్రతీక డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లులు

మునగాల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



పేదలు ఆత్మగౌరవంగా బతికేందేకు సీఎం కెసిఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం తీసుకు రావడం జరిగిందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కలకోవ గ్రామంలో రూ. 2,01,60,000 వ్యయంతో నిర్మించిన 40 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల అందించాలనే లక్ష్యంతో నిర్మించారన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించడానికి మన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల అన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు ఇరుకు గదులు, ఇబ్బందులతో కూడిన నిధులు, అతి తక్కువ వ్యయంతో అరకొర వసతులతో ఇచ్చిన ఇళ్ల కాకుండా సీఎం కెసిఆర్ తెలంగాణలో నిరుపేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉండే విధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తున్నారన్నారు. ప్రభుత్వమే స్వంతంగా నిర్మించి లబ్దిదారులకు అప్పగిస్తుందన్నారు. ఇలా ఏ రాష్ట్రంలోనూ జరగడం లేదన్నారు. ప్రభుత్వం నిరుపేదల పక్షపాతిగా పనిచేస్తుందన్నారు. త్వరలో సొంత స్థలం ఉన్న పేద ప్రజలకు ఇండ్ల నిర్మాణానికి రూ. 3 లక్షలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఎంపికలో పారదర్శకత పాటిస్తూ లబ్దిదారులను ఎంపిక చేశామన్నారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, కందిబండ సత్యనారాయణ, నల్లపాటి శ్రీనివాసరావు, ఎలకా నరేందర్‌రెడ్డి, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, సర్పంచ్ కొంపల్లి సుజాత వీరబాబు, ఎంపిటిసి గన్నా భవాని నరసింహరావు, ఎల్‌పి రామయ్య, ఉడుం కృష్ణ, చింతకాయల ఉపేందర్, పాషా, రాంబాబుగౌడ్, వీరబాబు, నాగేందర్, ప్రభుత్వ అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో ప్రగతి విప్లవం

మునగాల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



గ్రామపంచాయితీల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నర్సింహాపురం, కోదండ రామాపురం గ్రామాల్లో ఒక్కొక్క గ్రామపంచాయితీ భవనానికి రూ. 20 లక్షల చొప్పున రూ. 40 లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయితీ భవనాలకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాతే రోడ్లకు మహర్ధశ వచ్చిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి పల్లెకు రోడ్లు రావడమే కాకుండా ప్రతి గ్రామంలోనూ అంతర్గత రోడ్లు కూడా వచ్చాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ తెచ్చిన సీఎం కెసిఆర్ చొరవ తీసుకుని గ్రామపంచాయితీల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్ధశ వచ్చిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు టిఆర్ఎస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అన్ని గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యలకా బిందు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, సర్పంచ్‌లు కారింగుల నాగమణి సైదులు, దేవరకొండ రమేష్, వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ రాంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కనుమర్లపూడి శ్రీనివాసరావు, బొమ్మ చిన్న వెంకన్న, కృష్ణారెడ్డి, నాగేంద్రబాబు, రాంబాబు, గ్రామ పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

నడిగూడెం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గ్రామాల్లో చర్చిలను విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. క్రైస్తవులు పెద్ద ఎత్తున చర్చిలకు తరలివచ్చి ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. ఫాస్టర్లు ప్రార్ధనల్లో పాల్గొని గుడ్‌ఫ్రైడే ప్రాధాన్యతను తెలియజేశారు. సిలువపై వేలాడదీసిన యేసయ్య పొందిన గాయాలచేతనే మానవులకు రక్షణ కలిగిందని ఫాస్టర్లు పేర్కొన్నారు. యెహోవా వలనే సహాయం కలుగుతుందని పేర్కొన్నారు. తోటి మానవులకు, సహాయం చేయాలని, ప్రాణకోటి పట్ల దయ కలిగి ఉండాలని పలు సూక్తులు చెప్పారు. అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని భక్తిపారవశ్యాన్ని చాటుకున్నారు. పాటలు పాడుతూ గుడ్‌ఫ్రైడే వేడుకల ప్రాధాన్యతను వివరించారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరికి నిరసనగా ఈ నెల 10న జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముందు జరిగే నిరసన దీక్షను విజయవంతం చేయాలని మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి దున్నా అంజయ్య, కోశాధికారి ఎండి ఇబ్రహీం కోరారు. సమస్యలు పరిష్కరించాలని ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రికి వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్య, ఆరోగ్య చికిత్స సౌకర్యాలు అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం వాయిదాలు వెంటనే విడుదల చేయాలని, పిఆర్‌సి ఏర్పాటు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని, డిసెంబర్ 17ను జాతీయ పెన్షనర్ల దినోత్సవంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించేంత వరకు దశల వారీగా ఆందోళన చేపడతామన్నారు. నిరసన దీక్ష అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.

## సంక్షేమ పథకాలపై ప్రచారం

నడిగూడెం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మండలంలోని చెన్నకేశవాపురం, వేణుగోపాలపురం గ్రామాల్లో శుక్రవారం పల్లె పల్లెకు ఓబీసీ – ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కరపత్రాలతో ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి చైతన్యపరిచారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఉపాధ్యక్షుడు ఎస్‌కె లతీఫ్, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, ఉపాధ్యక్షుడు చల్లా శ్రీను, వెంకన్న, రెడ్డిపల్లి రాముడు, వెంకటేశ్వర్లు, గోపి, శేఖర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

మునగాల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్ఐ లోకేష్, సర్పంచ్ చింతకాయల ఉపేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సందీప్ జ్యూయెల్లర్స్ వారు సేవా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. మండుటెండలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివంపంద్రాలో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, సేవా సమితి సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

నడిగూడెం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవార ం మండలంలోని వివిధ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వైద్యాధికారి లక్ష్మీప్రసన్న ఈ సందర్భంగా పలు సూచనలిచ్చారు. ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు పాటించా లన్నారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే మంచి అలవాట్లను చేసు కోవాలన్నారు. మంచి అలవాట్ల ద్వారానే వ్యాధులు దరి చేరకుండా చూసు కోవచ్చన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం విషయంలో డాక్టర్ల సలహాలు, సూచ నలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కళావతి, విజయ్ కుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధ, శ్రీదేవి, గీత, పద్మావతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నీటి కోసం అల్లాడుతున్న ఖానాపురం గ్రామస్తులు

### ఖాళీ బిందెలతో మహిళల నిరసన

అనంతగిరి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో 2, 3, 4, 5 వార్డులో గ్రామపంచాయితీ నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయా వార్డుల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 2వ వార్డు కాలనీ ప్రజలు మాట్లాడుతూ గత రెండు నెలలుగా నీరు రాకపోవడంతో అవస్థలు పడుతున్నామని, చుట్టుపక్కల కూడా ఎక్కడా బోరింగ్ లేకపోవడంతో నీటి కోసం హరిగోస పడుతున్నామన్నారు. అసలు వేసవి కాలం కావడంతో నీటి వాడకం ఎక్కువగా ఉండడం, పశువులకు నీళ్ల పెట్టడానికి కూడా నీళ్ల దొరకని పరిస్థితి ఉందన్నారు. ఇదే విషయమై గతంలో గ్రామానికి చెందిన వారు నీరు రావడం లేదని నిరసన వ్యక్తం చేసినా కనీసం అధికారులు ఇటువైపు వచ్చి చూసిన దాఖలాలు కూడా లేవని, ప్రజల సమస్యలపై పట్టించుకునే నాథుడే లేరని వాపోయారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేపట్టి నీటిని విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## తమ్మరలో హాత్ సే హాత్ జోడో యాత్ర

కోదాడ టౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజలెవరూ సంతోషంగా లేరని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని తమ్మరలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. దేశంలో, రాష్ట్రంలో పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని రానున్న ఎన్నికల్లో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు చేయడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అన్నారు. పార్టీని బలోపేతం చేయడంతో పాటు స్థానిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుదొడ్డి ధనమూర్తి, చింతలపాటి శ్రీనివాస్, బాల్‌రెడ్డి, బాగ్దాద్, సైదిబాబు, మాతంగి బసవయ్య, రంగారెడ్డి, నారపరాజు రంగారావు, జానీ, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజీలో భాగస్వామ్యం అయిన బండి సంజయ్‌ని కఠినంగా శిక్షించాలి

## - పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి-సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు

మోతె, ఏప్రిల్ 7, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో పేపర్ లీకేజీ వ్యవహారంలో భాగస్వామ్యం వహించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని కఠినంగా శిక్షించి, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని విబలాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామశాఖ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో కష్టపడి, కుటుంబాలకు దూరంగా ఉండి ఉన్నత ఉద్యోగాలు చేయాలని అనేక మంది నిరుద్యోగులు శిక్షణ కేంద్రాలకు వెళ్లి ప్రభుత్వ ఉద్యోగం కోసం శిక్షణ తీసుకుని ఉద్యోగం కోసం



పరీక్ష రాసిన తర్వాత పేపర్ లీకేజీ వ్యవహారం బయటికి రావడం దీని వెనక బీజేపీ హస్తం ఉండడం, లీకేజీని స్వయంగా నడిపించడం నిరుద్యోగులను మోసం చేసినట్టే అని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ పదవ తరగతి పేపర్ లీక్ చేయడం దీని వెనుకాల కూడా బీజేపీ హస్తం ఉండటం దారుణం అని ఇది బీజేపీ చేసిన కుట్ర అని దీనికి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సూత్రధారిగా ఉండడం బీజేపీ కావాలని నిరుద్యోగుల, విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుతుందని ఆయన అన్నారు. వెంటనే పేపర్ లీకేజీకి పాల్పడిన బండి సంజయ్‌ని దానిలో పాల్గొన్న వారిని కఠినంగా శిక్షించాలని వారు అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శు ముల్కూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, నాగం మల్లయ్య, ముల్కూరి సాగర్‌రెడ్డి, మన్నెమ్మ, శ్వేత, వెంకన్న, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 8వ రోజు కొనసాగుతున్న బీజేపీ రిలే నిరాహార దీక్ష

ఆలేరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త: ఆలేరు మున్సిపల్ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో అసంపూర్తిగా ఉన్న రైల్వే అండర్ పాస్ నిర్మాణం కోసం నిర్మాణ కమిటీ కోఆర్డినేటర్ బందెల సుభాష్ అధ్యక్షతన చేపట్టిన నిరాహార దీక్ష 8వ రోజుకు చేరింది. దీక్షలో కూర్చున్న బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు మిట్టపల్లి బాస్కర్‌గౌడ్, కటిక వెంకటేష్ బీజేపీ నాయకులు చింతకింది బాస్కర్‌లకు పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్ పూలమాల వేసి దీక్షను ప్రారంభించారు. బందెల సుభాష్ మాట్లాడుతూ ఈ అండర్‌పాస్ నిర్మాణం నాలుగు



సంవత్సరాలుగా పూర్తి కావడంతో ప్రజల ప్రాణాలకు నిప్పు పొంచి ఉందని గతంలో పట్టాలు దాటుతూ ఎంతో మంది ప్రమాదాల బారిన పడుతూ తీవ్రగాయాలతో వికలాంగులుగా మారడమే కాకుండా ప్రాణాలు సైతం కోల్పోయారని అన్నారు. ప్రధాన సమస్య అయిన అండర్‌పాస్ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని లేనియెడల భవిష్యత్తులో తీవ్రతరమైన ఆందోళన కార్యక్రమాలు చేయడం తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా ఆలేరులో కుల సంఘాలకు వ్యాపార వర్గాలకు నిరాహార దీక్షకు మద్దతు తెలపాలని కరపత్రంలో వర్గాలకు నిరాహార దీక్షకు మద్దతు తెలపాలని కరపత్రంలో ఆహ్వానం తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కటకం రాజు, కల్లెం రాజు, పడగాల శ్రీనివాస్, జిల్లా నాయకులు తోట మల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు జట్ట సిద్దులు, వస్తం ఆంజనేయులు, మల్లారెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా సురేష్‌రావు పుట్టినరోజు వేడుకలు

పెన్‌పహాడ్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త: మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు పుట్టినరోజు వేడుకలను పెన్‌పహాడ్, లింగాల, అనంతారం, నారాయణగూడెం, సింగారెడ్డిపాలెంతో పాటు వివిధ గ్రామాల్లో గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకులు కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. సురేష్‌రావు పార్టీ పెద్దల ఆశీస్సులు, ఏఐసీసీ కమిటీ సభ్యులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ సహకారంతో ఉన్నతంగా ఎదగాలని కార్యకర్తలు కోరుకుంటూ ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రతి కార్యకర్త సురేష్‌రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలో 1000 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ



పంచాయితీ కార్యాలయం వద్ద సురేష్‌రావు ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మామిడి మైసయ్య, నాయకులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి, జూకూరి గాంధీ, మామిడి చంద్రం గౌడ్, మొండి కత్తి లింగయ్య, కత్తి రవీందర్, ఒగ్గు రవి, సలిగంటి రమేస్, చెనగాని రాంబాబు, షేక్ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# పాల్టీ రైతులను ప్రభుత్వపరంగా ఆదుకుంటాం



ఆత్మకూర్(ఎం),ఏప్రిల్ 7 ప్రభాతవార్త: మండల పరిధిలోని పారుపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు,ఈదురు గాలులకు పారుపల్లి గ్రామానికి చెందిన లగ్గాని రమేష్,పోతుగంటి అంజయ్య, శ్రీనివాసు, రాములుకు చెందిన కోళ్ల ఫారాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వవిప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి కోళ్ల ఫారలను సందర్శించి ఆర్థికంగా నష్టపోయిన పౌల్ట్రీ రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ లగ్గాని రమేష్‌గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్‌గౌడ్,రైతు సమన్వయసమితి కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మండల అధ్యక్షులు బాషబోయిన ఉప్పలయ్యయాదవ్, లగ్గాని రంగయ్యగౌడ్, ప్రవీణ్‌రెడ్డి,కాలె మల్లేష్, రామ్‌రెడ్డి,గొరేటి శ్రీనివాస్, యాస మహేందర్‌రెడ్డి,దుంప వరుపరాములు, సుంచు నాగరాజు, బెజబోయిన మహేష్,కాంబోజు భానుప్రకాష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వ విధానాలతో వివిధ రంగాలకు అన్యాయం



ఆత్మకూర్(ఎం),ఏప్రిల్ 7 ప్రభాతవార్త: ప్రధాని మోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వ విధానాల వలన దేశంలోని వివిధ రంగాల్లో అన్యాయం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. బిజెపి విధానాల వలన దేశ సమైక్యత, సమగ్రతలకు వాటిల్లే ప్రమాదాలను ప్రజలకు వివరించడం కోసం ఈనెల 14అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా బిజెపి కో హఠావ్...దేశ్ కో బచావ్ కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యం చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇంటింటికి సిపిఐ పార్టీ పేరుతో ప్రజలను కలవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను, అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలని,అసంఘటిత రంగాలకు పిఎఫ్,పెన్షన్ సౌకర్యం కల్పించాలని, దళితబంధు పథకాన్ని పారదర్శకంగా కలెక్టర్ల ద్వారా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు ఉప్పల ముత్యాలు, సుంకరి హరిశ్చంద్ర, జల్లి రాములు, గుర్రం రాజమణి, చెక్క దయాకర్‌రెడ్డి, మారుపాక వెంకటేశం, సుల్తాన్ పురుషోత్తం,కసరబోయిన సత్తయ్య, సిద్దులు, ఎండి నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు మానవాళికి పాప విమోచన క్రయదనమే గుడ్‌ఫ్రైడే

సూర్యాపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త: పట్టణ కేంద్రంలో 4వ వార్డు నందు బేతెస్ద పార్థన మందిరంలో ఘనంగా గుడ్‌ఫ్రైడే ఆరాధనా నిర్వహించారు. ఈ సందర్భంగా బేతెస్ద మినిస్ట్రీస్ పౌండర్



సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డా. దుర్గం ప్రభాకర్ గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలు క్రైస్తవ ప్రజలకు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా 90శాతం ప్రజలు ఆరాధిస్తున్న దేవుడు యేసుక్రీస్తు అని, శిలువలో ప్రేమను గూర్చి ప్రపంచానికి బోధించారు. అని గుడ్‌ఫ్రైడే అనగా క్రీస్తును శిలువ వెయ్యటం, కల్వరి కొండ వద్ద అతని మరణం యొక్క జ్ఞాపకాలను గుర్తుచేసుకొన్నారు. ఆయన పొరుగువారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలంటూ తాను భూమిపై జీవించిన రోజుల్లో బోధనలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ హోషన్నా సురేష్, వెంకన్న, వీరబాబు, యేసుపాదం తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

ఆలేరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త: ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలో 8వ వార్డు భరత్‌నగర్‌లో కటకం బాలరాజు ఇటీవల మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని పద్మశాలి చేయూత సభ్యులు కుటుంబాన్ని పరామర్శించి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతకింది మురారి, చిక్క శ్రవణ్‌కుమార్, వంగరి శివకుమార్, చింతకింది వెంకటేష్,



గజ్జల రమేస్, డాక్టర్ చింతకింది వెంకటేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మల్లేష్‌కు సన్మానం



ఆలేరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్, జనగామ జిల్లాలో తరిగొప్పుల మండలం సోలిపురం గ్రామంలో 20 ఎకరాల భూమివాదంలో కురుమల మీద దాడి జరిగిన విషయంపై వెళ్లే క్రమంలో ఎన్‌హెచ్ 163 జాతీయ రహదారిపై లహరి డబ్బా ఆలేరు కురుమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుక్రవారం రోజున ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటీసీ తోటకూరి అనురాధ, బీరయ్య, కురుమ జిల్లా అధ్యక్షులు గవ్వల నర్సింహులు, మండల అధ్యక్షులు జూకంటి ఉప్పలయ్య, పత్తి వెంకటేష్, జూకంటి శంకర్, కొడె మహేందర్, మచ్చ సత్తయ్య, కదూరి అచ్చయ్యగౌడ్, బంద పర్వతాలు, దయ్యాల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం



తుంగతుర్తి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త: గ్రామాల అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఎమ్మెల్యే కిషోర్ సహకారంతో రూ.4 లక్షల మండల పరిషత్ నిధులతో మంజూరైన డ్రైనేజీ కాల్వ పనులను ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో అన్ని మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏశమల్ల సుశీల సామెల్, ఎంపీటీసీ ఎలైజర్, ఉపసర్పంచ్ జటంగి అనిత లింగయ్య, మల్యాల రాములు, జట్టంగి రవి, జటంగి మల్లయ్య, కలకోట్ల మల్లేష్, నాగిరెడ్డి, సామెల్ పాల్గొన్నారు.

# అంధత్వరహిత తెలంగాణే లక్ష్యంగా బిఆర్ఎస్ సర్కార్

**- ఎమ్మెల్యే భాస్కర్‌రావు**

దామరచర్ల ఏప్రిల్ 7 ప్రభాతవార్త

అంధత్వంలేని తెలంగాణ లక్ష్యంగా కెసిఆర్ సర్కార్ దూసుకుపోతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నలమోతు భాస్క ర్‌రావు అన్నారు. శు క్రవారం దామరచర్ల మండలకేంద్రంలో షాపింగ్ కాంప్లెక్స్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 18న కెసిఆర్ ప్రారంభించిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ఇప్పటి కే కోటి మందికి చేరువైందన్నారు. మిరా ్యలగూడ నియోజకవర్గంలో 1 లక్ష 53 వేల 655 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 38,689మందికి కంటి అద్దాలను ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. అనంతరం సిఎం సహాయనిధి ద్వారా మండలవ్యాప్తంగా 24మందికి మంజూరైన రూ.10 లక్షల 94 వేల విలువ గల చెక్కులను లబ్ధి దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఉమ్మడి జిల్లాల వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, కుందూరు వీరకోటిరెడ్డి, జడ్‌పిటిసి లలిత, ఎంపిపి ధీరావత్ నందిని, ఎండి.యూసుఫ్, ఎస్‌కె.నాగుల్‌మీరా,పడిగపాటి పెదకోటిరెడ్డి, దారగాని వెంకటేశ్వర్లు, సోము సైదిరెడ్డి, బాల సత్యనారాయణ, వీరబాబు, బైరం గోపితదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలో శుక్రవారం గుడ్ ఫ్రైడేను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మున్సిపాలిటీపరిధి లో రామాపురంలోని చర్చి ఆధ్వర్యంలో వీధులలో శ్రీవ మార్గాన్ని నిర్వహించారు. కాథలిక్ చర్చి ఫ్రైడేను ఉపవాస దినంగా పరిగణించి ఏసుక్రీస్తు ప్రాణత్యాగాన్ని తలుచుకొని చర్చిలో రోజంతా ప్రార్థనలతో గడిపారు. క్రైస్తవులందరు ఉపవాస దీక్షలు చేస్తూ శ్రీవ మార్గంలో పాల్గొనా ్నరు. శ్రీవమార్గాన్ని భక్తి ప్రపత్తులతో ఏకతాటిపై నిర్వహించిన ఫాదర్ సాగర్‌బాబును అభినందించారు.

## పెద్ద మసీదులో ఇఫ్తార్ విందు

హుజూర్‌నగర్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని పెద్ద మసీదులో పవిత్ర రంజాన్ ఉపవాసాల సందర ్భంగా హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానం పూడి సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇస్తున్న ఇఫ్తార్ విందు కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఇఫ్తార్ విందు సందర్భంగా ఏర్పాటు చేసిన దువా, నమాజ్ కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా మహమ్మదీయ సోదరీ సోదరులకు చేసేటటువంటి ఉపవాస దీక్షలన్నీ అల్లా స్వీకరించి అందరినీ సుఖ సంతో షాలతో, ఆయురారోగ్యా ల్యతో ఉండేలా దీవించాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నానని అన్నారు. నియోజకవర్గాన్ని వేగంగా అభివృద్ధి చేస్తున్నామని, ఖబ్రస్తాన్ కొరకు రూ.5లక్షలు కేటాయించి అభివృద్ధి చేస్తామని ఆయన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మైనార్టీ నాయకులు సాదిక్, షఫీ, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు అమర్‌నాథ్, మండలపార్టీ అధ్యక్షులు గోపీనాథ్‌రెడ్డి, హరిబాబు, జడ్‌పి కోఆప్షన్ మెంబర్ ఇమ్రాన్, జెఎస్‌డి, కార్మిక విభాగం నాయకులు పచ్చిపాల ఉపేందర్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు ప్రథమ కార్యవర్గ సమావేశం

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త




పట్టణంలోని ఎస్‌టియుభవన్‌లో శు క్రవారం జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.సదానందంగౌడ్ హాజరై ్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పీఆర్సీ కమిటిని వెంటనే ప్రకటించాలని, బదిలీలు, ప్రమోషన్లు వేసవి సెలవుల్లో తప్పనిసరిగా నిర్వహించాలని, పీఆర్సీ, ఏరియర్స్, పెండింగ్ డీఏలు వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఒరుగంటి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు కెవి.సత్య నారాయణ, రామిశెట్టి శ్రీనివాస్, ఎం.వెంకటరమణ, జిల్లా నాయకులు ఒరుగంటి నాగేశ్వరరావు, టి.వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, వివిధ మండలాల బాధ్యులు బూర వెంకటేశ్వర్లు, ఎలగొండ శ్రీనివాస్, బాలబోయిన పవన్, పాలూరు అంజయ ్య, గోవిందనాయక్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి




నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలో నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంట్ అధికార ప్రతినిధి ఇంజమూరి వెంకటయ్య డిమాండ్ చేశారు. నేరేడుచర్లలో ఇండ్ల స్థలాల కోసం నిరుపేదల సంఘం ఆధ్వర ్యంలో 38వ రోజు శుక్రవారం దీక్షకు మద్దతు తెలిపిన సందర్భంగా మాట్లాడుతూ గత 38రోజులుగా నిరుపేదలు దీక్ష చేస్తు న్నప్పటికీ పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, రెవిన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని నిరుపేదలకు ఇండ్లస్థలాలు మంజూరు చేసి దీక్ష విరమింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పచ్చిపాల వెంకన్న, కర్నె నాగిరెడ్డి, ఎడవెల్లి వెంకటకృష్ణ, పాతకోటి అర్జున్, రణపంగ జైశ్రీరాం, నిరుపేదల సంఘం నాయకులు వాసా పల్లయ్య, సయ్యద్‌హుస్సేన్, వాసా కరుణాకర్, కోటమ్మ, మాలా ంబి, సోమమ్మ, లక్ష్మి, అలివేలు, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని విద్యానగర్‌కు చెందిన కాసోజు రమణాచారి ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా ఆయన పిల్లల విద్యకోసం నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి రూ.40వేలు, బట్టు మధు రూ.10వేలు విరాళంగా ఇవ్వగా నేడు అందజేశారు. అంతేగాకుండా రమణాచారి మిత్రబృందం ఇటీవల రూ.1 లక్ష 28వేల ఆర్థి క సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, కార్యదర్శి వల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి జిలకర రామస్వామి, డైరెక్టర్లు కర్రి సూర్యనారాయణరెడ్డి, లింగనబోయిన రామకృష్ణ, సభ్యులు రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, విశ్వనాథం, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త



రంజాన్ పండుగ సందర్భంగా నేరేడుచర్లలో జనసేన పార్టీ నియోజకవర్గ కార ్యనిర్వాహకులు సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇవా ్చరు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏక త్వానికి సర్వ మత సమ్మేళనానికి భారతదేశమే నిదర్శనమని పేర్కొన్నారు. ముస్లింలు ఎంతో నియమ నిష్టలతో చేసే రోజా ఉపవాసం ఎంతో పవిత్ర మైందని, ఈ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మరాజు శ్రీను, చారి, నాగా, వాసు, చరణ్, చందు, పవన్, లక్ష్మణ్, పవన్‌కళ్యాణ్, మధు, అంజి, మైనార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు ఆర్టీసి బస్సులు నడిపించాలి

నేరేడుచర్లరూరల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లాలోని పలు గ్రామాలకు ఆర్టీసి బస్సులు నడిపించాలని ప్రజలు కోరుతున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అన్ని రహదారులు మర మ్మతులు చేయబడి ఉనా ్నయి. బిటి రోడ్లు వేసిన గ్రామాలకు ఆర్టీసిబస్సు లు నడిపించాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్టీసి బస్ సౌకర ్యం లేకపోవడం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే ఎమ్మె ల్యే, ఎంపి జోక్యం చేసుకొని ఆర్టీసి బస్సులను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నూతన రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన ఎంపిటిసి

చింతలపాలెం ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులను సకాలంలో అందించాలని నక్కగూడెం ఎంపిటిసి సైదిరెడ్డి అన్నారు. మండలకేం ద్రంలోని షేక్ అమీనాకు చెందిన రేషన్ దుకాణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మహత్యం, నాయకులు మోహన్‌రెడ్డి, మైబెల్లి, సుందర మౌళీశ్వరరెడ్డి, కొండలు, ఉదయ్‌తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని 24వ వార్డు చింతలబజార్‌కు చెందిన పున్నం అనసూర్య శుక్రవారం మృతి చెందగా మలిదశ ఉద్యమకారుడు ఎడ్ల విజయ్, కౌన్సిలర్ గుంజ భవానిలు ఆమె మృతి పట్ల సంతాపం ప్రకటించారు. మున్సిపల్ చైర్‌పర్ ్సన్ గెల్లి అర్చ్న రవి సహకారంతో దహన సంస్కారాలు జరిపించుటకు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో వల్లపుదాసు లక్ష్మయ ్య, తమ్మిశెట్టి నాగ, బోడ వరలక్ష్మి, తండు సత్యవతి, రాములు, జాఫర్, పాస్టర్ ఆదాం, బాలబోయిన కోటయ ్య, కుటుంబ సభ్యులు వెంకన్న, నరేష్, నర్సి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొనా ్నరు.



## ఘనంగా సామూహిక కుంకుమార్చనలు

మేళ్ళచెరువు ఏప్రిల్ 7 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు, పంచామృత అభిషేకము లు, హారతులు, దైవ నామస్మరణ, భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర ్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం వస్తే ఇందిరమ్మ ఇల్లు వస్తాయి: బీర్ల ఐలయ్య

<u>తుర్కపల్లి ప్రభాతవార్త:</u>

ఇందిరమ్మ రాజ్యం వస్తే ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం దయ్యం బండ తండా, మంచి రోజు మామిళ్ల, తుర్కపల్లి మండల కేంద్రం, జెతిరామ్ తండా, ములకలపల్లి గ్రామాల్లో రెండో రోజు హాత్ సే హాత్ జోడో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గడపకు వెళ్లి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.500కే గ్యాస్ అందిస్తామని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మా ఫౌండేషన్ ద్వారా వాటర్ క్యాన్లు అందజేస్తామని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ



అధికారం లోకి వస్తేనే మళ్ళీ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుందనుకుంటే ప్రజలు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. ప్రతి గ్రామంలో గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లలే ఉన్నాయని తెలిపారు. మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం రావాలని, వస్తే ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని తెలిపారు. బీర్ల ఫౌండేషన్‌తో నియోజకవర్గంలో అనేక రకాలుగా సేవ కార్యక్రమాలు చేస్తున్నామని, నాలుగు అంబులెన్స్ లతో ఎవరికి ప్రమాదం జరిగిన వారిని ఆస్పత్రికి చేర్చుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఓబీసీ జిల్లా చైర్మన్ రాహుల్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ప్రతిభ రాజేష్, మోహన్ బాబు, మాజీ సర్పంచ్ సోమోల వెంకటేష్, మండల మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, నాయకులు వెంకటేష్ గౌడ్, ఆకుల సతీష్ కుమార్, పసుల సత్యనారాయణ, సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాభారతి సాహితీ, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడిగా అరవింద్

<u>మోత్కూరు, ప్రభాత వార్త :</u>



ప్రజాభారతి సాహితి, సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం స్థానిక శ్రీవిద్యానికేతన్ ఎస్‌వీఎన్ కిడ్స్ పాఠశాలల్లో వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ విఠలాచార్యులు, గౌరవాధ్యక్షులు ఎస్.ఎన్.చారి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో అధ్యక్షులుగా దేవినేని అరవింద్ రాయుడు, ప్రధాన కార్యదర్శి గుమిడెళ్ళ వెంకన్న, ఉపాధ్యక్షులు బోళ్ళ హన్మంత్, కోశాధికారి గాదె వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి కోమటి మత్స్యగిరి, ప్రచార కార్యదర్శి నీల యాకయ్య, సాంస్కృతిక కార్యదర్శి బయ్యని వెంకటేశ్వర్లు, మహిళా కార్యదర్శి మజ్జిగ రాజేశ్వరిలతో పాటుగా ఆరుగురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో ఇండ్ల రాంప్రసాద్, బయ్యని రాజు, కూరెళ్ళ యాక్వామి, గొడుగు బాలరాజు, మోత్కూరు సుజాత, సజ్జనం మనోహర్, గౌరవ సలహాదారులుగా అభినయ శ్రీనివాస్, తొగిటి మనోహరాచారి, మొగుళ్ళపల్లి సోమయ్య, తొర్రె ఉప్పలయ్య, మర్రి జయశ్రీ, వారాల యాదగిరిల సమక్షంలో సమావేశానికి హాజరైన ప్రజాభారతి సాహితీ సంస్థ సభ్యులు ఈ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఉభయ కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర సమావేశం జయప్రదం చేయండి

### -సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్

<u>యాదగిరిగుట్ట ప్రభాతవార్త:</u>

హైదరాబాద్‌లో ఈ నెల 9వ తేదీన జరిగే సీపీఐ, సీపీఐ(ఎం) రాష్ట్ర సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ పిలుపునిచ్చారు. శుక్రశారం యాదగిరిగుట్ట సీపీఐ కార్యాలయంలో ఉభయ పార్టీల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో వస్తున్న రాజకీయా పరిణామల నేపథ్యంలో జరిగే ఉద్యమాలకు పరిస్పర సహకారం అందుకొని పనిచేసేందుకు ఈ సమావేశం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) అఖిలభారత కార్యదర్శి సీతారాం, ఏచూరి సీపీఐ అఖిల భారత కార్యదర్శి డి.రాజ్‌లతోపాటుగా ముఖ్యమైన నాయకులు హాజరు కానున్నారు అని అన్నారు. దేశంలో ఉన్న



బీజేపీ ప్రభుత్వం మతోన్మాదంతో పాటుగా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటర్లకు దాతదత్తం చేస్తుందని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ టెన్ పేపర్ విషయంలో అయన పార్లమెంట్ సభ్యత్వాన్ని తొలగించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఉభయ పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పని చేయాలని, ప్రజా ఉద్యమాలను ఉధృతం చేసేందుకు ప్రజలను చైతన్యవంతం చేయాలని వారు కోరారు. ఇరు పార్టీలు ఉద్యమాలల్లో ఐక్యంగా పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, బట్టుపల్లి అనురాధ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ, సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి, సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు పేరబోయిన మహేందర్, బబ్బూరి శ్రీధర్, గొరేటి రాములు, కళ్ళేపల్లి మహేందర్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన పెంటయ్య, పట్టణ కార్యదర్శి జీ.రాజు తదితరులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ పాదయాత్రను విజయవంతం చేయండి

### -మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనవత్ శంకర్ నాయక్

<u>తుర్కపల్లి, ప్రభాతవార్త:</u>




కాంగ్రెస్ పార్టీ జాతీయ కమిటీ అగ్రనేత రాహూల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను వివరిస్తూ ఆ యాత్ర యొక్క ఉద్దేశాన్ని ప్రజలకు తెలియచేయాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నిర్వహిస్తున్న హాత్ సే హాత్ పాదయాత్రను విజయవంతం చెయ్యాలని తుర్కపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనవత్ శంకర్ నాయక్ శుక్రవారం మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 8న తుర్కపల్లి మండలంలోని మాదాపూర్, చిన్న లక్ష్మాపూర్, నాగయ్యపల్లి తండా గ్రామాల్లో హాత్ సే హాత్ పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు, ఈ పాదయాత్రను ఆలేరు నియోజవకర్గ ఇన్చార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కార్యకర్తల బలంతోనే కాంగ్రెస్ పార్టీకి విజయం

### -ఇంద్రియాలలో నూతన కాంగ్రెస్ గ్రామకమిటీ ఎన్నిక

<u>భూదాన్‌పోచంపల్లి ప్రభాతవార్త:</u>



భూదాన్ పోచంపల్లి మండలం లోని ఇంద్రియాల, రామ లింగం పల్లి, శివరెడ్డిగూడెం కాంగ్రెస్ గ్రామాలలో సమీక్ష సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా ఇంద్రియాల, రామలింగంపల్లి హాజరై నూతన కాంగ్రెస్ గ్రామశాఖ కమిటీలను ఎన్నుకున్నారు. ఇంద్రియాల, రామలింగంపల్లి నూతన కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీలను ఎన్నుకున్నారు. ఇంద్రియాల గ్రామ శాఖ అధ్యక్షుడిగా పానగంటి లింగస్వామి, ఉపాధ్యక్షుల గుగులోత్ మైపాల్, ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి యాదగిరి, రామలింగంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా బంటు గణేష్, ఉపాధ్యక్షులు మండల దుర్గాప్రసాద్, కార్యదర్శి రామావత్ శ్రీనివాస్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బిజీ ఆర్ ఫౌండేషన్ తరపున బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, అనిరెడ్డి జగన్‌రెడ్డి, ఉప్పునూతల వెంకటేశం, తోట శ్రీనివాస్, కాసుల అంజయ్య, సామ చొక్కారెడ్డి, బోధ శ్రీధర్, టింకిల్ కార్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపాలనే దళిత బంధు పథకం

<u>తుర్కపల్లి ప్రభాతవార్త:</u>

దళితుల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపాలని, వారిని ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రాజాపేట, తుర్కపల్లి, వలిగొండ, రామన్నపేట మండలాల్లో దళిత బంధు లబ్ధిదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పథకం ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటివరకు లబ్ధి పొందిన దళిత కుటుంబాలు ఆర్థికంగా ముందంజలో ఉన్నాయని అన్నారు. డ్రైవర్లుగా ఉన్నవాళ్లు ఓనర్లు అయ్యారని, బట్టల షాపులో పనిచేసే వారు బట్టల షాప్ సొంతంగా పెట్టుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి పేరు చిరస్థాయిగా ఉండేలా దళిత బంధు పథకం ద్వారా దళితులంతా ఆర్థిక అభివృద్ధితో స్వయం సాధికారతతో వెలుగొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి దళిత బంధు పథకం ప్రవేశపెట్టినందుకు దళితులు ముఖ్యమంత్రికి ఎప్పటికి రుణపడి ఉంటారని అన్నారు. అనంతరం దళిత బంధు లబ్ధిదారుల చైర్మన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, సూపర్డెంట్ శ్రవణ్‌కుమార్, సంబంధిత గ్రామ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సిబ్బంది ర్యాలీ

<u>వలిగొండ ప్రభాతవార్త:</u>



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో, వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, వర్కట్‌పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వైద్యులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్యంగా జీవించాలంటే పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని, ప్రతిరోజు వ్యాయామం చేయాలని, జబ్బులు ప్రబలకుండా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్వామి, వేణు మాధవి, జ్యోతి, సత్యవతి, సువర్ణ, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, వైద్య సిబ్బంది, ఆవ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెనుయేలు చర్చిలో ఘనంగా గుడ్‌ఫ్రైడే

*పెన్‌పహాడ్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:*



మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని, మండల పరిధిలోని చీదెళ్ల పెనుయేలు వర్షిప్ సెంటర్ చర్చిలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే ఆరాధన ఘనంగా నిర్వహించారు. తొలుత గుడ్ ఫ్రైడే సంకీర్తనలు ఆలపించారు. గుడ్‌ఫ్రైడేను ఉద్దేశించి ఆ సంఘకాపరి పాస్టర్ జెజె సామ్యూల్ సన్ మాట్లాడుతూ, ప్రపంచ మానవాళి కోసం తన ప్రాణం పణంగా పెట్టి తన స్వరక్తంతో మనల్ని కొని మన పాపముల నుండి విడిపించేందుకు ఈ భూమి మీదకు దైవ కుమారుడు అయిన క్రిస్తు యేసు వచ్చి సర్వ మానవాలి రక్షణ కోసం ప్రాణం పెట్టి.. మనల్ని ఈ లోక పాపముల నుండి యేసుక్రీస్తు విడిపించాడని, యేసుక్రీస్తు వారు సిలువపై పలికిన చివరి ఏడు మాటలు వివరణ చెప్పి అనంతరం సంఘంలో బోధించాడు. మన నుండి ఏమి ఆశించకుండా మన మనస్సు మార్చుకోమని చెప్పిన గ్రంథం, పాపాలను విడిచి పెట్టి సత్యంలో నడవాలని బోధించిన సత్య వాక్యం బైబిల్ అని సామ్యూల్ సన్ అన్నారు. అందరూ మారు మనస్సు పొంది బైబిల్ మార్గంలో నడవాలని అన్నారు. మండలంలోని అన్ని పెనుయేలు సంఘాలలో గుడ్‌ఫ్రైడే ఆరాదనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాణిక్యమ్మ, పౌలు, లాజరు, సమాదానం, సువార్త, వీరాచారి, పరిమళ, మార్తమ్మ, జానకమ్మ, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాక మల్లేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు


*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేయగా అనంతరం కార్యకర్తలు ఆయనకు శాలువాలతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రెడ్డి, కోర్ కమిటీ నాయకులు అనీ రెడ్డి జగన్‌రెడ్డి, ట్వింకిల్ కార్ వెంకటేశం, భారత లవకుమార్, పానుగంటి లిగస్వామి, ఉడతల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## మార్క నర్సమ్మకు ఘన నివాళి

*వలిగొండ ప్రభాతవార్త:*



మండలంలోని రెడ్లరేపాకకు చెందిన మార్క నరసమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందింది. కాగా శుక్రవారం నర్సమ్మ దశదిన కర్మల సందర్భంగా నకిరేకర్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నోముల మల్లేశం, నీలం బాపురావు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల

*బీబీనగర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*



రంజాన్ పర్వదినం సందర్భంగా శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి ఆద్వర్యంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, ఉప సర్పంచు దస్తగిరి, నాయకులు కొంతం లింగయ్య, ఎండి.మోహిన్, ఎలుగల నరేందర్, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే హ్యాట్రిక్ విజయం :గాదరి కిషోర్‌కుమార్

*నూతనకల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే మూడవసారి గెలుపుకు నాంది పలుకుతాయని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఏర్పడిన టీఆర్ఎస్ పార్టీ 8 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన అనంతరం దేశ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ఏర్పడిందని, కేసీఆర్ రానున్న రోజుల్లో అబివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశాఎట్టనున్నారని తెలిపారు. గత పాలకుల కాలంలో ఎడారిగా మారిన తుంగతుర్తి నియోజకవర్గం హత్యలతో రక్తం పారిన ఈ ప్రాంతంలో గోదావరి జలాలతో సస్యశ్యామలమై పంటలు పండుతున్నాయని వారన్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు, బీమా, ఆసరా పింఛన్, వంటి అనేక అబివృద్ధి సంక్షేమ పతకాలు రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ని గెలిపిస్తారని దీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి పౌరునికి తెలియపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మతోన్మాద బీజేపీ రాష్ట్ర మతా వ్యాప్తి పేరుతో దేశంలో అల్లకొల్లాలను సృష్టిస్తున్నారని అన్నారు. కనీసం పదవ తరగతి పేపర్ లీకేజీలో కూడా బీజేపీ నాయకుల పాత్ర ఉండడం అవమానకరమని విమర్శించారు. ఈ ఆత్మీయ సమ్మేళనమే బీఆర్ఎస్ బలగమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి డైరెక్టర్ ఒంటెద్దు నరసింహారెడ్డి, భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్‌పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఎసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్, సర్పంచ్ల పోరం మండల అద్యక్షులు చూడి లింగారెడ్డి, స్థానిక ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు, తాడూరి లింగయ్య, మోహన్ రావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : పుట్ట మల్లేష్


*ఆలేరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:*



సీఎం రిలీఫ్ పేదలకు వరం అని, దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపాలిటి కేంద్రంలో వివిధ వార్డులలో లబ్దిదారులకు తోట ఎల్లయ్య 60,000, ఎగ్గిడి సాయిరాం 57,000, చింతకింద ఆంజనేయులు 37,500 షేక్ మతిన్ 27,500, కందుల శ్రీకాంత్ 19,000 బండి అండాలు 25,000, చెక్కిళ్ల నవ్య 60,000, జట్ట శివప్రసాద్ 30,000 సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాదవి వెంకటేష్, కౌన్సిలర్ రాయపురం నరసింహులు, బేతి రాములు, కందుల శ్రీకాంత్, కోఆప్షన్ సీస రాజేష్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, ఆర్‌టీఏ నెంబర్ పంతం కృష్ణ, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, కుండే సంపత్, జూకంటి ఉప్పలయ్య, పాసిగంటి శ్రీనివాస్, దుదుక గణేష్, మెరుగు కృష్ణమూర్తి, దుర్గేష్, బింగి రవి, ముదిగొండ శ్రీకాంత్, పూల శ్రవణ్, ఆలేటి బాలకిషన్, సరాబు సంతోష్, దెయ్యాల సంపత్, మన్నే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపూర్‌కు ఉత్తమ జాతీయ అవార్డు

*ఆత్మకూర్ఎస్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:*



ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందజేసి అమలు చేయడంలో ఆత్మకూర్ మండలం ఏపూరి గ్రామ పంచాయి తీకి మన రాష్ట్ర స్థాయి, మీరు జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయితీగా ఎన్నికయింది. 2021/22 ఏడాదికి గాను జాతీయ స్తాయిలో దీన్ దయాల్ ప్రెండ్లీ పంచాయితీ అవార్డుకు ఏపూర్ సర్పంచ్ సానబోయిన రజితా సుధాకర్ ఎంపికయ్యారు. గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలతో పాటు రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి దత్తత తీసుకొని ప్రత్యేక నిధులు కేటాయించారు. అదే విధంగా రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గ్రామాన్ని సందర్శించి సుమారు 50 లక్షల అభివృద్ధి నిధులు అందజేశారు. మహిళా సర్పంచ్‌గా అన్ని పార్టీల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అబివృద్ధి సాధించిన సర్పంచ్ రజిత సుధాకర్‌ను పలువురు అభినందించారు. గ్రామ అభివృద్ధిలో సహకరించిన రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి అవార్డుకు సహకరించిన మంత్రి జగదీష్‌రెడ్డికి వివిధ శాఖల అధికారులకు ప్రజాప్రతినిదులకు సర్పంచ్ రజిత సుధాకర్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి: గౌడిచర్ల సత్యనారాయణగౌడ్

*తుంగతుర్తి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:*



కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రబుత్వం కృసి చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నియోజకవర్గ అద్యక్షులు గౌడిచర్ల సత్యనారాయణగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో కార్మికులకు లేబర్ బీమా కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ తన సొంత ఖర్చులతో భవన నిర్మాణ కార్మికుల కోసం లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను అందిస్తున్నారని అన్నారు. 18 నుండి 55 సంవత్సరాలు ఉన్న ప్రతి కార్మికుడు బీమా సౌకర్యానికి అర్హులని అన్నారు. కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6,30,000 సహజ మరణానికి రూ.1,30,000 శాశ్వత అంగవైకల్యానికి రూ.4,30,000, తాత్కాలిక అంగవైకల్యానికి రూ.2,30,000 కూతురు వివాహానికి రూ.30 వేలు, కూతురు ప్రసవానికి రూ.30 వేలు కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# దేవాలయ నిర్మాణానికి విరాళం

*పెన్‌పహాడ్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి, దుర్గా మహేశ్వర, దేవాలయ నిర్మాణంలో భాగంగా శుక్రవారం గ్రామానికి చెందిన దాత మాతంగి అరవిందు దర్మపత్ని ఉషారాణి రూ.10116లను దేవాలయ నిర్మాణ కర్త, గ్రామ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావుకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ దాతల సహకారంతో నిర్మిస్తున్న దేవాలయాలను విరాళం అందించటం అభినందనీయం అన్నారు. దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు బాగస్వాములై విరాళం అందించాలని దాతలను కోరారు. ఈ కార్యక్రమంలో దొంగరి నాగయ్య, జడ వీరయ్య, కొప్పోలు రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# కవితను కాపాడేందుకు సీఎం కెసిఆర్ ప్రయత్నాలు

## విద్యార్థులకున్న జ్ఞానంలో పాలకులకు ఒక్క శాతం కూడా లేదు

## జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి



*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 07 ప్రభాతవార్త*

లిక్కర్ స్కామ్‌లో ఉన్న ఎమ్మెల్సీ కవితను కాపాడేందుకు సీఎం కెసిఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని, రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు, గ్రంధాలయంలో నిరుద్యోగులతో ముఖాముకి నిర్వహించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంజి యూనివర్సిటీ లోపలికి వెళ్లకుండా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను పోలీసులు గేటు వద్ద అడ్డుకున్నారు. బీఎస్పీ కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. యూనివర్సిటీలోకి వెళ్లేందుకు ఆయనకు అనుమతి లేనందున తాము అడ్డుకున్నామని పోలీసులు చెప్పగా బిఎస్పీ కార్యకర్తలు పోలీసుల తీరును నిరసిస్తూ వాగ్వివాదానికి, నిరసనకు దిగారు. రెండు వర్గాల మధ్య తోపులాటలతో కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొనగా చివరకు పోలీసులు ఆయనను లోనికి అనుమతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్న జ్ఞానంలో ఒక్క శాతం కూడా ఇక్కడి పాలకులకు లేదని, మన బతుకులు మార్చాలనే సోయి ఈ పాలకులకు లేదన్నారు. జిల్లా లైబ్రరీలో కనీసం కుర్చీలు, ఫర్నిచర్, పుస్తకాలు కూడా లేవని, విద్యార్థులు మండుటెండలో పోటీ పరీక్షలకు సన్నద్ధ మవుతున్నారన్నారు. ప్రజాధనం రూ. 175 కోట్లతో ప్రగతి భవన్ నిర్మించుకుని లక్షలు విలువ చేసే కుర్చీలు, ఫర్నిచర్ సమకూర్చుకున్నారని, 12 గంటలకు ఆఫీస్‌కు వచ్చే సీఎం కెసిఆర్ దేశ ప్రధాని వేతనం కంటే ఏ రాష్ట్ర సీఎంకు లేని రీతిలో రూ. 4.25 లక్షల నెల వేతనం 1వ తేదీనే తీసుకుంటున్నారన్నారు. ప్రగతి భవన్‌లో ప్రతి రూం, కారిడార్‌లో కూడా ఏసీ ఉంటుంది కానీ పిల్లలు చదివే లైబ్రరీలో ఏసీ ఉండవద్దా అని ప్రశ్నించారు. లీకేజిలు కామన్ అంటున్నారు కోతికి కొబ్బరిచిప్ప దొరికినట్లు అయిందని జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి అంటున్నారని, విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన ఉంటే మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, లింగయ్య, కిషోర్‌తో పాటు జిల్లా ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లీకేజిపై పోరాడాలని షర్మిళ మాకు లేక రాసిందని, రాజన్న రాజ్యంలో కూడా లీకేజిలు జరిగాయని, 30 శాతం ఉద్యోగాలు అమ్ముకుని 70 శాతం ఉద్యోగాలిచ్చారని ఆరోపించారు. ఉద్యోగాలు అమ్ముకున్న డబ్బుతో ఒక సభ్యుడు యుజిసి సభ్యుడు అయ్యాడన్నారు. వంద కోట్ల లిక్కర్ స్కాం చేస్తే అడిషనల్ అడ్వకేట్ జనరల్ నిందితుల పక్షాన పోరాడడానికి ఈడీ కార్యాలయానికి వెళ్లారు కానీ విద్యార్థుల కోసం ఎందుకు పోరాడ రన్నారు. ఉద్యోగాల కేసులు ఎందుకు పరిష్కరించరని ప్రశ్నించారు. పదవ తరగతి పేపర్ లీకేజి కేసులో 48 గంటల్లో నిందితులు, ప్రధాన సూత్రధారులను అరెస్టు చేశారని, మార్చి 11వ తేదీన సోర్స్ నుండి పేపర్ లీకైందంటే పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ దగ్గర ఉండాల్సిన పాస్‌వర్డ్ ఒక పీఏ దగ్గరికి పోయిందన్నారు. తాను గురుకుల పాఠశాలల రిక్రూట్‌మెంట్ చైర్మన్‌గా వ్యవహరించానని, ఎలాంటి అవకతవకలు జరగకుండా నిర్వహించానని, కాన్ఫిడెన్షియల్ రూమ్‌లో ఉండే కంప్యూటర్లు యుఎస్‌బి అప్రూవల్ ఉండదన్నారు. ప్రవీణ్ ఓఎంఆర్ షీట్ బయటకు రాకపోతే ఈ కుంభకోణం బయటకు రాకపోయేదని, రూ. 10 లక్షల నుండి కోటి రూపాయల వరకు పేపర్ అమ్ముకునే దందా ఇంకా కొనసాగేదన్నారు. నేను ఆమరణ నిరహార దీక్ష చేసి డిమాండ్ చేస్తే పరీక్ష రద్దు చేశారని, 103 మార్కులు వచ్చిన వ్యక్తి హాల్‌టిక్కెట్ నెంబర్ ఎందుకు తప్పు రాస్తారని, ముఖ్యమంత్రి కార్యాలయం నుండి కమీషన్‌కు వివరాలు వస్తాయని, అలాంటి వారికి తప్పకుండా ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇది నిరంతరం జరుగుతున్న ప్రక్రియ అని టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్‌రెడ్డి కటాఫ్ మార్కుల గురించి ఎందుకు చెప్పడం లేదని, చాలా మంది కమీషన్ ఉద్యోగులు పరీక్ష రాశారని ఆరోపించారు. అందుకే వారి వివరాలు, ఓఎంఆర్ షీట్‌లు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. జగదీష్‌రెడ్డికి దమ్ముంటే నిరుద్యోగుల కోసం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ అరెస్టు అయిన వెంటనే వచ్చి ప్రెస్‌మీట్‌లు పెట్టిన మంత్రులు, ఎమ్మెల్యేలు పబ్లిక్ సర్వీస్ కమీషన్ లీకేజిలపై ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. వరంగల్ పోలీసుల వలే సిట్ అధికారులు వివరాలు ఎందుకు ప్రకటించడం లేదన్నారు. బోర్డు సభ్యులు లింగారెడ్డి, సత్యనారాయణ, కారెం రవీందర్‌రెడ్డి, సుమిత్రాదేవి వీరంతా కెసిఆర్, కవిత అనుచరులేనని ఆరోపించారు. చైర్మన్ కఠినంగా పేపర్ రూపొందించామని చెబుతున్నారని, మరి దామెర రమేష్, షమీమ్ వంటి వారు బార్ అండ్ రెస్టారెంట్‌లో చదివిన వారికి 100 మార్కులకుపైగా ఎలా వచ్చాయని ప్రశ్నించారు. మొదటి 10 వేల మంది హాల్‌టిక్కెట్లు, ఫోన్ నెంబర్లు తీసుకుని కమీషన్‌లో పనిచేస్తూ పరీక్ష రాసిన వారి ఫోన్ నెంబర్లు, బోర్డు చైర్మన్, సభ్యుల నెంబర్లు తీసుకుని మ్యాచ్ చేస్తే 10 నిమిషాల్లో దొంగలు దొరుకుతారన్నారు. కానీ సిట్ అధికారులు ఇది చేయడం లేదని, పోలీసుల దగ్గర ఉన్న సాఫ్ట్‌వేర్ ఉపయోగించి పనిచేస్తే బండి సంజయ్ మాదిరిగానే కెసిఆర్, కెటిఆర్ కూడా దొరుకుతారన్నారు. గ్రూప్ - 1 రద్దు అయింది కదా పాస్ అయిన వారి వివరాలు బయట పెట్టాలన్నారు. ఈ కుంభకోణంపై పోరాటం చేయడానికి అన్ని పార్టీలతో కలిసి బోర్డు రద్దు చేయాలని, సీబీఐ విచారణ జరపాలని, కొత్త బోర్డు పెట్టిన తరువాతనే తిరిగి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఏప్రిల్ 18న ఇందిరా పార్కువద్ద మహాధర్నా చేపడుతున్నామన్నారు. బోర్డు ప్రక్షాళన చేసిన తరువాతనే మళ్లీ పరీక్షలు నిర్వహించాలని లేకుంటే పరీక్షలు జరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేష్ చౌహాన్, సాంబశివరావు, నర్ర నిర్మల, పూదరి సైదులు, అనిల్, కవిత, శోభ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి కృషి

*కోదాడ రూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 25వ వార్డు కబరస్తాన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కులాల, మతాల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందని, అలాంటి వారి పట్ల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. గత పాలకులు ముస్లిం మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకుని వదిలేశారని నేడు బిఆర్ఎస్ ప్రభుత్వం వారికి అండగా నిలిచిందన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనన్నారు. అన్ని వర్గాల ప్రజలు బాగుంటేనే అది మంచి సమాజం అవుతుందన్నారు. ముస్లిం మైనార్టీల



సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ షఫీ, నాయకులు పైడిమర్రి సత్యబాబు, చింతల నాగేశ్వరరావు, చింతల లింగయ్య, రహీం, వంటిపులి శ్రీను, నిజాం, మహిమూద్, అతహర్, డీఈ పిచ్చయ్య, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 07 ప్రభాతవార్త*



ఏసుక్రీస్తు చనిపోయిన సందర్భంగా జిల్లా కేంద్రంలో గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న మరియగిరి గుట్టపై నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి హాజరయ్యారు. ఏసును శిలువకు వేలాడదీసిన తీరును ప్రదర్శించగా భక్తులు కన్నీటి పర్యంతమయ్యారు. ఏసుక్రీస్తును స్మరిస్తూ విలపించారు. పట్టణంలోని సెయింటనరీ చర్చి, గెరిజీముకొండతో పాటు వివిధ చర్చిలలో గుడ్‌ఫ్రైడే వేడుకలను నిర్వహించారు.

## విద్యార్థులకు అండగా బిఎస్పీ ఉంటుంది

*కోదాడ రూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*




నియోజకవర్గంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ పట్టణంలోని గ్రంధాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు బహుజన సమాజ్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రతి రోజు భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. దూర ప్రాంతాల నుండి వచ్చి పోటీ పరీక్షలకు గ్రంధాలయంలో ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు మద్యాహ్న సమయంలో ఇంటికి వెళ్లలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న వారికి ప్రతి రోజు భోజన సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా మంచిగా చదివి ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించి కోదాడ నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి నియోజకవర్గానికి సేవ చేసే వారిగా ఎదగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకల గోపాలస్వామి, గుంటి రవి, చింతల మహేష్, బండి వెంకటేష్, నలమాద హరీష్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 07 ప్రభాతవార్త*

వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 17 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరు అయిన రూ. 8,14,500 చెక్కులను శుక్రవారం తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తన కా ్యంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర ్భంగా ఆయన మాటా ్లడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అనేది నిరుపేదలకు గొప్ప వరమన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలను మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

*మునుగోడు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*



మండలంలోని పలు చర్చిలలో గుడ్‌ఫ్రైడే వేడుకలు భకి ్తశ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రం లోని కమ్మగూడెం యేసు నామకరణ దేవా లయంలో ఫాదర్ ధన్‌రాజ్ మాట్లాడుతూ కరుణామయుడైన యేసుప్రభు జీవితం త్యాగానికి చిహ్నామన్నారు. మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం ఇవన్నీ తన జీవితం, భోదనల ద్వారా జీసస్ లోకానికి ఇచ్చిన సందేశాలని పేర్కొన్నారు. మొదటగా గ్రామ పురవీధులలో శిలువ మార్గం నిర్వహించారు. 40 రోజుల ఉపవాస దీక్షను విరమింపజేసుకుంటున్న సందర్భంగా దేవాలయంలో ఆల్ ఇండియా క్యాథలిక్ క్రిస్టియన్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు మారినేని ప్రభాకర్ చౌదరి, మరి కొంత మంది భక్తులు కలిసి అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, గ్రామ క్యాథలిక్‌లు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అకర్షితులై పార్టీలోకి వలసలు: ఎమ్మెల్యే భగత్



*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 7:*

బీఅర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు అకర్షితులై పార్టీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనుముల మండలం పులిమామిడి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ పార్టీని వీడి బీఅర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఅర్ సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, పులిమామిడి గ్రామ సర్పంచ్ మాలే వెంకట్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బూరుగు వెంకటేశం, కోఅప్షన్ మెంబర్ ఇరుగంటి నాగయ్య, ఎంపీటీసీ కలకుంట్ల వెంకటాచారి, దుండుగుల కోటయ్య, దోరేపల్లి వెంకన్న, రావిళ్ల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యం

## నాగార్జునసాగర్ ఎంఎల్ఎ నోముల భగత్



*మాడ్గులపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

గ్రామాల అభివృద్ధి గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను ముఖ్యమంత్రి కెసిఆర్ సాకారం చేస్తున్నారని నాగార్జునసాగర్ ఎంఎల్ఎ నోముల భగత్ అన్నారు. శుక్రవారం మాడ్గులపల్లి మండలం గ్యారకుంటపాలెంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.20లక్షల వ్యయంతో నిర్మాణం చేయనున్న గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ సర్కారు పనిచేస్తుందన్నారు. గత పాలకుల కాలంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక వెనుకబడి పోయాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల ముఖ చిత్రాలనుమార్చివేసిందన్నారు. గ్రామపంచాయితీలకు నెలనెల నిధులు మంజూరు చేఉ్త గ్రామాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నేడు పట్టణాలకు దీటుగా గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గ్రామాల్లో రోడ్డు, మంచినీరు విద్యుత్తు, ప్రాథమిక విద్యా, ప్రాథమిక ఆరోగ్యం వంటి అన్ని మౌలిక సౌకర్యాలు ఉన్నాయన్నారు. గ్రామాలు అభివృద్ధిలో పోటీపడాలని అభివృద్ధి చెందిన గ్రామపంచాయితీలను గుర్తించి ప్రభుత్వం అవార్డులు అందజేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పోకల శ్రీవిద్యారాజు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ మోసిన్ అలీ, స్థానిక సర్పంచ్ జొన్నలగడ్డ విజయశ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి మసిమక్కు రజిత నరేందర్, ఎంపిడిఓ దండ జితేందర్‌రెడ్డితోపాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజీకి కారకులు కేసీఆర్ కుటుంబం

*నార్కట్‌పల్లి,ఎప్రిల్ 7 ప్రభాతవార్త*

పార్టీలు మారిన ప్రజాప్రతినిధులను బర్తరఫ్ చేయాలని మునుగోడు మాజి శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచి టీఆర్ఎస్‌లో చేరిన చిరుమర్తి మరియు మిగతా 10 మంది సభ్యత్వాన్ని చిత్తశుద్ధి కలిగిన నాయకులైతే రద్దు చేయాలని కాని నిబద్ధతగా బిజెపిని నమ్ముకుని ఉన్న బండి సంజయ్ సభ్యత్వాన్ని రద్దు చేయమనడం హాస్యాస్పదమని ఆయన అన్నారు.శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో పార్టీ కార్యకర్త నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంటు ప్రారంభోత్సవానికి ఆయన హాజరయి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మోసానికి నమ్మకద్రోహానికి మారుపేరుగా ఉన్న చిరుమర్తి లింగయ్యను నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని, ఆయన ఆర్థిక స్థితిగతులలో మార్పులనూ గమనిస్తున్నారని ఆయన అన్నారు వచ్చే ఎన్నికల్లో చిరుమర్తికి డిపాజిట్లు కూడా దక్కవని , ఆయన వెంట ఉండే నాయకులే చిరుమర్తి గెలుపును కోరుకోవడం లేదని అన్నారు.డ్రామాలకు కేరాఫ్‌గా ఉన్న కేసీఆర్ కుటుంబమే లీకేజీలకు సూత్రదారులని, వారిని ప్రశ్నించే గొంతుకగా ఉన్న బండి సంజయ్‌పై అసత్య ఆరోపణలు చేస్తూ అక్రమ కేసులలో ఇరికిస్తున్నారని ఆయన ఆరోపించారు.మునుగోడు ఎన్నికల సందర్భంగా తన గెలుపును జీర్ణించుకోలేక దొంగ దెబ్బ తీయడానికే ఎమ్మెల్యేల కొనుగోలు వీడియోలు అంటూ దొంగ వీడియోలను విడుదల చేసి ప్రజలను పక్కదోవ పట్టించారని అన్నారు. నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తే ప్రభుత్వాలు మరుతాయా, బిజెపి గెలుపుని అడ్డుకోడానికే డ్రామాలు చేశారని అన్నారు. స్వలాభం కోసమే కేసీఆర్ కుటుంబం ఉద్యోగ పరీక్షల ప్రశ్నాపత్రాలను లీక్ చేసి లక్షలాది మంది నిరుద్యోగుల భవిష్యత్తును అగమ్యగోచరంగా చేసిన వారు, కేవలం కక్షపూర్తి చర్యగానే పదవతరగతి ప్రశ్నాపత్రం లీక్ అంటూ ఏ1గా ఉంచి బండి సంజయ్‌ను అరెస్టు చేయడం అక్రమం అని అన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించినందుకే బండి పై కేసు నమోదు చేశారని ఆరోపించారు.అధికారం అడ్డుపెట్టుకుని దాచిన కోట్లు, చేసిన పాపాలే వారిని జైలు పాలు చేస్తాయని అన్నారు. అర్ధరాత్రి తాగిన మైకంలో ఎం చెయ్యాలో అర్థం కాక బండి సంజయ్‌ను అరెస్టు చేయించాడని కేసీఆర్‌కు ప్రజలు తప్పక బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.ఆత్మగౌరవం కోసం తెచ్చుకున్న తెలంగాణలో నాయకులు తమ ఆత్మగౌరవాన్ని సీఎం కేసీఆర్ కాళ్ళ కింద తాకట్టు పెట్టే దుస్థితి వచ్చిందని అన్నారు.ఎమ్మెల్యేలు, మంత్రులకు కనీస గౌరవం కూడా లేదని కేసీఆర్ కుటుంబానిదే రాజ్యమని ఆయన మండిపడ్డారు.సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పజ్జూరి వెంకట్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కోరివి శంకర్, మునుకుంట్ల గణష్,లింగాల వీరయ్య, రెస్టారెంటు యజమాని రాజునాయక్,మల్లెబోయిన రమేశ్, పాల్వాయి భాస్కర్ రావు, అలంపల్లి కిషన్, తరాల శ్రీను, నడింపల్లి శ్రవణ్ కుమార్, రాజెందర్ రెడ్డి,కొప్పు శ్రీకాంత్, మండల నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా -



*నార్కట్‌పల్లి,ఎప్రిల్ 7 ప్రభాతవార్త*

తమ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామస్థులు శుక్రవారం నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి వినతి చేయగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య హామీ ఇచ్చారు.గ్రామంలోని పలు సమస్యలతో పాటు మసీదు వద్ద సిసి రోడ్డు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించి వారికి భరోసా కల్పించారు.

## వేసవిలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి ఎస్ఐ శివకుమార్

*తిరుమలగిరి 07 ప్రభాతవార్త*



వేసవిలో ఎక్కువ దొంగతనాలు జరగకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ శివకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఇంటి నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు విలువైన వస్తువులను ఇంట్లో పెట్టవద్దని, ఆరు బయట నిద్రించే సమయంలో ఇంటికి తాళాలు వేసుకోవాలని, ఇంటి నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. సమాచారం ఇచ్చినట్లయితే రాత్రి వేళలో పెట్రోలింగ్ చేస్తామని బయటకు వెళ్లే సమయంలో వాట్సాప్ నెంబర్ 8712686040 కి ఇంటి అడ్రస్, ఎన్ని రోజులు వెళ్తున్నామనే విషయాన్ని సంక్షిప్త సందేశం ద్వారా పోలీసులకు అందించాలని చెప్పారు. రాత్రి వేళల్లో అనుమానంగా తిరిగే వ్యక్తులను పలకరించాలని విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి వెళ్లకూడదని ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండామని చెప్పాలన్నారు. ఊరికి వెళ్లిన వారు వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకొని ఇంటికి చేరుకోవాలని అన్నారు. పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిదని సూచించారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు

*వేములపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు చాలా పకడ్బందీగా జరుగుతున్నాయని విద్యార్థులు ఎటువంటి భయాందోళనాలకు గురికావాల్సిన అవసరం లేదని, నిర్భయంగా పరీక్షలు రాసి మంచి గ్రేడింగ్ సాధించాలని బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లమేకల వెంకయ్య కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పరీక్షలు ప్రారంభమైన దగ్గర నుంచి ప్రతిరోజు పేపర్ లీక్ పేర్లతో పత్రికలు, టెలివిజన్‌లలో వార్తలు వస్తుండటంతో అసలు పరీక్షలు జరుగుతాయా? వాయిదా పడతాయా? అని ప్రతిరోజూ అటు విద్యార్థులు ఇటు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనలకు గురవుతున్నారని తెలిపారు. మరోవైపు విద్యార్థులు పరీక్షలకు భయంతో సరిగా సిద్ధం కాలేకపోతున్నారన్నారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో పరదీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని ఎటువంటి రాజకీయ జోకయం పరీక్షలలో అవసరం లేదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు పరీక్షలకు సిద్ధం అయ్యేలా చూసుకోవాలని పరీక్షలపై విద్యార్థులకు తల్లిదండ్రులు మనోధైర్యం కల్పించాలని కోరారు. ఇప్పటికి మూడు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని మిగిలిన మూడు పరీక్షలు అలానే జరుగుతాయని అన్నారు. బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పరీక్షలపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. చిన్నపిల్లల పరీక్షలపై ఎవరైనా రాజకీయం చేయడం తగదన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. పరీక్షలు ప్రశాంతంగా విద్యార్థులు రాసుకునేలా అందరూ సహకరించాలని కోరారు.

## ఆరోగ్య సమాజ స్థాపనకు కృషి

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 7 ప్రభాతవార్త*



ఆరోగ్య సంబంధిత సమాచారిన్ని ఎప్పటిప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేస్తూ ఆరోగ్య సమాజ స్థాపనే ముఖ్య కర్తవ్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి డా॥సారా సుల్తానా ఆరోగ్య సిబ్బందికి సూచించారు.శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నార్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో భాగంగా ఆరోగ్య సిబ్బందితో కలిసి ర్యాలి నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన ఆరోగ్య సదస్సులో భరతజాతి వైద్యపితామహుడు "చరకుని" చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.2022-23 సంవత్సరలో ఉత్తమ సేవలందించిన సిబ్బందికి "ఆరోగ్య దీప్తి" పురస్కారాలను అందించారు.నార్కట్‌పల్లికి చెందిన కె.గీత, మాద ఎడవెల్లి గ్రామానికి చెందిన బి.నాగమణి, యల్లారెడ్డిగూడెం గ్రామం కే.శేఖర్‌లకు పురస్కారాలు అందించారు.ఉత్తమ ఆశగా యం.నిర్మలకు పురస్కారం అందజేశారు.కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు,ఆరోగ్యపర్యవేక్షకులు బి.పద్మ, యం.చంద్రకళ, కిశోర్ కుమార్, అజయ్‌కుమార్,శ్రీనయ్య, పి.శ్రీనయ్య, యం.స్వామి,శైలజ, శ్రీనమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ఆరాధన కార్యక్రమం

నాగారం 07 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శుక్రవారం గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఫణిగిరి గ్రామంలో బిషప్ ప్రభుదాస్ చర్చి సంఘం మరియు సంఘ కాపరి జి.రత్నాకర్ ఆధ్వర్యంలో సిఎస్ఐ మిషన్ కాంపౌండ్ నుండి ఫణిగిరి గ్రామంలోని చర్చి వద్దకు ఏసుక్రీస్తు సిలువ మోయుట ప్రదర్శించారు. ఈ సందర్భంగా రత్నాకర్ చర్చిలో ప్రసంగిస్తూ ఏసుక్రీస్తు మహోన్నత క్షమాపణ సంపన్నుడని తన దేహానికి మేకులు కొడుతున్న వారిని కూడా క్షమించండి అంటూ వేడుకున్న దయార్థ హృదయుడని తెలిపారు. ప్రపంచ మానవాళి కొరకు తన ప్రాణం పెట్టి తన స్వ రక్తంతో మనల్ని మన పాపముల నుండి విడిపించుటకు ఈ భూమి మీదకు దైవ కుమారుడు ఏసుక్రీస్తు వచ్చి సర్వ మానవాళి రక్షణ కొరకు ప్రాణం పెట్టి మనల్ని ఈ లోక పాపము నుండి ఏసుక్రీస్తు విడిపించాడని యేసుక్రీస్తు సిలువపై పలికిన చివరి ఏడు మాటలు వివరిస్తూ ఆయన సంఘ సభ్యులకు వివరించారు. మనం మనసు మార్చుకోమని చెప్పిన గ్రంథం పాపాలను విడిచిపెట్టి సత్యంలో నడవాలని బోధించిన సత్య వాక్యం బైబిల్ అని సంఘ కాపరి రత్నాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ముదిగొండ లాజర్, కర్నీ మాణిక్యం, పెరమళ్ల జాన్‌వెస్లీ, నీరుడు జోసెఫ్, యాట భాస్కర్, బాషమండ్ల సుధాకర్, గోరంట్ల లక్ష్మయ్య, మణికుమార్, చిలుకూరి కిరణ్, ఏర్పుల వెంకన్న, రెబల్, వేమల్ల ప్రకాష్, సంఘ సభ్యురాలు ముదిగొండ కలమ్మ, కర్ల ధనమ్మ, గోరంట్ల జయమ్మ, సంగెం యాదమ్మ, పెరమళ్ల మరియమ్మ, యాట వసంత, యాట మంజుల, చిలుకూరి శ్వేత, గొడిశాల కల్పన, చిలుకూరి కృప, ఏరు గీత, పరిమళ, కరుణ, యువజన సంఘం మరియు సంఘ సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన మార్కెట్ మాజీ వైస్ చైర్మెన్

నాగారం 07 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లాకు చెందిన ననుబోతుల బుచ్చయ్య రేణుక దంపతుల కుమార్తె గౌతమి నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మెన్ గుండగాని అంబయ్యగౌడ్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు యాదవ్, అనంతుల సత్తయ్యగౌడ్, పాముకుంట్ల ఎల్లయ్యగౌడ్, వీరగాని రమేష్‌గౌడ్, బెల్లి నరేష్, శ్యామల కనకయ్య, అనంతుల వెంకన్న, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిటిడిపి అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా కృష్ణయ్య

దేవరకొండ,7,ఏప్రిల్ ,ప్రభాతవార్త:

టిటిడిపి దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా వస్కుల కృష్ణయ్య నియమితులయ్యారు. శుక్రవారం ఈ మేరకు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామక ఉత్తర్వులను అందజేశారు. దేవరకొండ నియోజకవర్గం పిఏపల్లి మండల అజ్మాపురం గ్రామానికి చెందిన కృష్ణయ్య, తెలుగుదేశం పార్టీలో 38సంవత్సరాలు కొనసాగుతూ గ్రామ శాఖ అధ్యక్షుడిగా, మండల అడక్‌కమిటి సభ్యులుగా, మండల,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా రెండు సార్లు ,జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శిగా,జిల్లా సమన్వయ సమితి సభ్యులుగా పనిచేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ తన కోఆర్డినేటర్‌గా బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆయన వెంట టిడిపి పార్టీ దేవరకొండ మండల అధ్యక్షులు గార్లపాటి శ్రీనివాస్, నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, చింతపల్లి మండల అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, చందంపేట మండల అధ్యక్షుడు బ్రహ్మచారి, డిండి మండల అధ్యక్షుడు మల్లయ్య, తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడువస్కుల రాజేష్, శ్యాం, సాయి, తదితరులు ఉన్నారు.



# చండూరు క్రీడాకారులకు బంగారు,వెండి,రజత పతకాలు

చండూరు,7ఏప్రిల్ , ప్రభాతవార్త:




జాతీయ స్థాయి డ్రాప్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో చండూరు గాంధీజి పాఠశాల విద్యార్థులు బంగారు,రజత పతకాలు సాధించారు. తెలంగాణ రాష్ట్ర జట్టు అండర్ 15సబ్ జూనియర్ బాలికల విభాగంలో చండూరు గాంధీజి పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుతున్న రుక్సానా ఉన్నిసా బంగారు పథకం కైవసం చేసుకోగా, బాలుర విభాగంలో 8వ తరగతి చదువుతున్న ఎండి సైఫ్ రజత పతకాన్ని పొందాడు. అండర్ 21యూత్ బాలుర విభాగంలో చండూరుకు చెందిన ఈ.తరుణ్ రెండో స్థానంలో నిలిచి వెండి పతకాన్ని కైవసం చేసుకున్నాడు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

చింతపల్లి,7,ప్రభాతవార్త:

దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా ,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలం మదనపురం గ్రామంలోని శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయం కమిటి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కమిటి చైర్మన్‌గా గండికోట శ్రీనివాస్, ధర్మకర్తలు కాసాని జంగయ్య, పడాల లింగయ్య, మారగోని యాదయ్య, మోక్తాల బిచ్చమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను ఆలయ కమిటి సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉడుత అఖిల, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, ఉపాధ్యక్షుడు ఉజ్జిని రఘురాంరావు, బిఆర్ఎస్ నాయకులు ఉడుత ఆక్రం యాదవ్, మాన బాస్కర్ , సమ్మిడి కిరణ్‌కుమార్ రెడ్డి, బత్తిని మధుసూదన్‌రెడ్డి, కొండూరు శ్రీనివాస్, చింతకుంట్ల విజయ్ , నాదిరి రమేష్, బాదేపల్లి పులిరాజు, బాదేపల్లి నీరంజన్, చాంద్ పాషా, దండేటికార్ మోహన్, పోగాకు శ్రీశైలం, బాలగోని శ్రీను,, మసిమర్ల శ్రీనయాదవ్, కొర్ర రమేష్, సుమన్ నాయక్, ఆరెకంటి మురళి, తదితరులు పాల్గొన్నారు.



# చిరుధాన్యాలపై అవగాహన



చండూరు,7ఏప్రిల్ , ప్రభాతవార్త:

చండూరు మండల పరిధిలోని కస్తాల గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో బుధవారం చిరుధాన్యాలతో చేసిన ఆహారంపై బాలింతలు, గర్భిణి స్త్రీలు ,చిన్నారులకు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత అవగాహన కలిగించారు. చిరుధాన్యాలు రాగులు, ,కొర్రలు, పెసర్లతో పాలు,పండ్లు, ఆకుకూరలు, గుడ్లు ఆహారంలో భాగంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెండు ద్రౌపతమ్మ, వెంకట్‌రెడ్డి, అంగన్వాడి టీచర్లు, మంగమ్మ,పద్మ, కళ్యాణి, నాగమణి, గ్రామ పంచాయితి కార్యదర్శి పార్వతి, ఆశా కార్యకర్తలు కట్ట పద్మ,సుమలత, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

తిరుమలగిరి 07 ప్రభాతవార్త

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటచలం అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి కోటచలం మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళలో నడక, యోగా, వ్యాయామం చేయాలని, చిరు ధాన్యాలతో కూడిన ఆహారం ఎక్కువగా తీసుకోవాలని జంక్ ఫుడ్ నుండి దూరంగా ఉండాలని చెప్పారు. ఎండకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ బిచ్చునాయక్, డాక్టర్ వాసవి, సూపర్‌వైజర్ రామచంద్రు, నర్సింహ్మరెడ్డి, శ్రీలత, రమాదేవి, సంధ్యరాణి, ధనమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మత్స్య కార్మికులను గుర్తింపు కార్డులు పంపిణీ

మాడ్గులపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

నాగార్జున సాగర్ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కన్నెకల్ నారాయణపురం గ్రామాలకు చెందిన ముదిరాజులకు మత్స్య పారిశ్రామిక సంఘం గుర్తింపు కార్డులను శుక్రవారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు వెలుగు రవి, రాష్ట్ర కార్యదర్శి బొళ్ల వెంకట్, జిల్లా ఉపాధ్యక్షులు రాసికం అనుమయ్య ముదిరాజ్, నిడమనూరు మార్కెట్ వైస్ ఛైర్మన్ మెరుగు రామలింగయ్యముదిరాజ్, స్థానిక సర్పంచ్ కాటేపల్లి సరితవెంకన్న, గ్యారకుంటపాలెం సర్పంచి జొన్నలగడ్డ విజయశ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ముసిమక్కు నరేందర్, సీనియర్ నాయకులు పిచ్చిరెడ్డి, నిడమనూరు మాజీ మండల పార్టీ అధ్యక్షులు పగిళ్ల సైదులు ముదిరాజ్,మహాసభ జిల్లా యువజన నాయకులు జోగు నాగేష్ ముదిరాజ్, బంటువారిగూడెం సర్పంచ్ రాంబాబుముదిరాజ్, మాడ్గులపల్లి మండల అధ్యక్షులు తవిటిసైదులు ముదిరాజ్, మత్స్య పారిశ్రామిక సొసైటీ సభ్యులు తవిటి లక్ష్మణ్ ముదిరాజ్, శ్రీను ముదిరాజ్, సైదులు ముదిరాజ్, అనిల్ ముదిరాజ్, వంశీ ముదిరాజ్, సైదులు ముదిరాజ్, నరహరి ముదిరాజ్, సతీష్ ముదిరాజ్, నాగరాజు ముదిరాజ్, యల్లయ్య ముదిరాజ్, వెంకన్న ముదిరాజ్, సైదులు ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, కొటేష్ ముదిరాజ్, రవి, నాగరాజు ముదిరాజ్, సూరయ్య ముదిరాజ్ తదితర ముదిరాజ్ నాయకులు మత్స్య పారిశ్రామిక సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# శశికుమార్ కుటుంబ సభ్యులకు అర్ధిక సహాయం

హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 7:



హాలియా మున్సిపాలిటీ 3వ వార్డుకు చెందిన శింగిరాల శశికుమార్ వారం రోజుల క్రిత్రం అనారోగ్యంతో మృతి చెందడంతో ఎన్‌సీఎమ్ పౌండేషన్ ఛైర్మన్ డీఈఈ నల్లగొండ అంజనేయులు శుక్రవారం శశికుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలిపి 10వేల రూపాయల అర్ధిక సహాయాన్ని అందజేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో నల్లగొండ సుధాకర్, బండి కిరణ్‌కుమార్, నల్లగొండ అనిల్‌కుమార్, నడిగంటి రాము, గుండ్ల సాయికుమార్, మేకల కోటి, పీకాని రాజేష్, పోలే చంద్రయ్య, మద్దిమడుగు మార్క్, పోతులపల్లి రవిశంకర్, బొంగరాల చిన్న, బుర్రి కాశయ్య, విజయ్, నర్సింహా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

కేతేపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:



పేపర్ లీకేజి ప్రధాన సూత్రదారి బిజెపి నాయకుడు బండి సంజయ్ తెలంగాణలోని విద్యార్థుల మధ్యలో చిచ్చుపెట్టి ఘర్షణ వాతావరణం కోసం బిజెపి కుట్ర రాజకీయాలు చేస్తుందని బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షులు వంటల చేతన్‌కుమార్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని బదనాం పాలు చేద్దామని ప్రజలలో గందరగోళం సృష్టించి చిల్లర రాజకీయాలు చేయడానికి బిజెపి పన్నాగం పండిందని వారు తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక, దొంగకుటిల రాజకీయాలు బిజెపి చేస్తుందని ప్రజాస్వామ్యం పద్దతిలో కేసిఆర్ ఎదుర్కొనే ధైర్యం లేదని ముఖ్యమంత్రి రాజకీయంగా ఇబ్బంది పెట్టాలని చూస్తే తగిన బుద్ది చెప్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షులు వంటల చేతన్ కుమార్, వంటెపాక కళ్యాణ్, అర్ణగుల మధు, సాయి, మణి, గంగరాజు, శివ, మల్లేష్, గణేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో ఆడుకునేవాళ్ళను కఠినంగా శిక్షించాలి

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 7 ప్రభాతవార్త



పదోతరగతి పరీక్ష ప్రశ్నా పత్రాల లీకేజితో విద్యార్థుల జీవితాలతో ఆడుకునేవాళ్ళను కఠినంగా శిక్షించాలని బిఆర్ఎస్‌వి, బిఆర్ఎస్ యూత్ సంఘాలు డిమాండ్ చేశాయి.శుక్రవారం స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజి వ్యవహారంలో కీలకంగా ఉన్న బండి సంజయ్ దిష్టి బొమ్మను ఆయా సంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన సంఘం మండల అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు నడింపల్లి మహేశ్ యాదవ్, ఉపాధ్యక్షులు రమేశ్ గౌడ్,కార్యదర్శి శాంతి రెడ్డి, నాయకులు నడింపల్లి నరేశ్, బొబ్బలి మహేశ్, రాగిరి శివశంకర్, జింకల కార్తీక్, పగిళ్ళ శివశంకర్, దేశగాని మచ్చగిరి, మేడబోయిన అభి, సతీష్,బొబ్బలి శివ, మండల యువత,యువ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నిరంకుశ పాలనపై ఉద్యమిస్తూనే ఉంటాం: మాయ దశరథ

యాదాద్రి భువనగిరి(ప్రతినిధి),ఏప్రిల్ 7 ప్రభాతవార్త:



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ జైలు నుండి విడుదల అయిన సంధర్బంగా బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో శుకవ్రారం స్థానిక వినాయక చౌరస్తా వద్ద టపాసులు కాల్చి బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.ఈ సంధర్బంగా ఫ్లోర్‌లీడర్ మాయ దశరథ మాట్లాడుతూపార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని అక్రమంగా అరెస్టు చేసి పంపించారని, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని అన్నారు.నిరుద్యోగ యువతకు బిజెపి అండగా ఉంటుందని,సీఎం కేసిఆర్ నిరంకుశ పాలనలో ఎన్ని కేసులు పెట్టినా భరించడానికి బిజెపి కార్యకర్తలు సిద్దంగా ఉన్నారని, నిరంకుశ పాలనపై ఉద్యమిస్తూనే ఉంటామని అన్నారు.ఈ కార్యకమ్రంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్, నీలం రమేష్, రత్నపురం బలరాం, జనగాం నర్సింహచారి,నల్లమాస వెంకటేశ్వర్లు, పట్నం కపిల్, పంచెద్దుల బలరాం తదితరులు పాల్గొన్నారు.

# కేతేపల్లి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా అయితగోని సురేష్‌గౌడ్



కేతేపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:

బుధవారం రోజున జరిగిన కేతేపల్లి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్ష ఎన్నికలు ఎన్నికల కమీషనర్ వంగూరు విజయకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. కేతేపల్లి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా అయితగోని సురేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడుగా అయితగోని వెంకన్నగౌడ్, కార్యదర్శిగా మారగోని లచ్చయ్యగౌడ్ ఎన్నుకోవటం జరిగింది. డైరెక్టర్స్‌గా పెద్ద వెంకటయ్యగౌడ్, మారగోని వెంకటయ్యగౌడ్, దిండుగల్ల వెంకన్న గౌడ్, టంగుటూరి సైదులుగౌడ్, భీమనపల్లి నరేష్‌గౌడ్, తండు సురేష్‌గౌడ్ వారిని డైరక్టర్స్‌గా ఎన్నుకోవటం జరిగింది.

# వ్యాపార కేంద్రంగా నిలుస్తున్న నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి,ఎప్రిల్ 7 ప్రభాతవార్త



హైద్రాబాదు విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న నార్కట్‌పల్లి పట్టణ కేంద్రం వివిధ వ్యాపారాలకు కేంద్రంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ మల్టీ క్విసైన్ రెస్టారెంటు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో చేపట్టబోతున్న రహదారి విస్తరణ పనులతో మరింత అభివృద్ధికి అవకాశం లభిస్తుందని, జాతీయ రహదారిపై ఉన్నందున మరిన్ని వ్యాపారావకాశాలు కలుగుతాయని వాటిని అందిపుచ్చుకుని యువత ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు.రెస్టారెంటు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాజు, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, శంకర్,వెంకట్, బోయపల్లి శ్రీనివాస్, దేవేందర్,శివశంకర్, శ్రీనివాస్,అశోక్ తదితరులు ఉన్నారు.

# దళితుల సాధికారత కోసమే దళితబంధు: బండ శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి(ప్రతినిధి),ఏప్రిల్ 7 ప్రభాతవార్త:



దళితుల సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన దళితబంధు పథకం ద్వారా దళితుల కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాది స్తున్నాయని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం ఆయన జిల్లాలో దళితబంధు పథకం ద్వారా లబ్ధిపొందుతున్నవారిని స్వయంగా కలిసి వారి వ్యాపార వివరాలను తెలుసుకున్నారు. రాజాపేట మండలానికి చెందిన సౌందర్య కొలనుపాకలో ఏర్పాటు చేసుకున్న మూడు యూనిట్ల కాంక్రీట్ మిల్లర్, ఆటోట్రాలీ, టైలర్ షాలపులను, తుర్కపల్లి మండలానికి చెందిన బత్తుల ఉపేంద్ర భువనగిరిలో ఏర్పాటు చేసిన సబ్ డీలర్ షాపు, ప్రాంచెస్ ఏజెన్సీ షాపులు, వలిగొండ మండలం కెచుపల్లి గ్రామానికి చెందిన బోడ మమత ఏర్పాటు చేసిన కిరాణా షాపులను ఆయన పరిశీలిచారు. అనంతరం దళితబంధు లబ్దిదారులను చైర్మన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జినుకల శ్యాంసుందర్,సంబంధిత గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

# ది నల్లగొండ ఫైనాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం




**నల్లగొండటౌన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

క్లాక్ టవర్ సెంటర్ నందు చలివేంద్రం ది నల్లగొండ ఫైనాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిష్టర్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపారస్తులు వ్యాపార దృక్పథమే కాకుండా సమాజంలో సేవ దృక్పథం అలవాటు చేసుకొని ఇలాంటి సామాజిక సేవ చేయాలని అందుకు స్వచ్ఛంద సంస్థలు ఇతరులు ముందుకు రావాలని కోరారు. గతకొన్ని సంవత్సరాలు నుండి క్లాక్ టవర్ సెంటర్‌లో వేసవికాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీరుస్తున్న ఫైనాన్స్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. అసోసియేషన్ అధ్యక్షులు ఆమంచి రాజలింగం మాట్లాడుతూ మా అసోసియేషన్ సభ్యుల సహకారంతో గతకొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవ కార్యక్రమాలుచేపట్టడం జరుగుతుందని గతంలో స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థి విద్యార్థులకు మా వంతు సహకారం అందించామని భవిష్యత్తులో కూడా మరికొన్ని సామాజిక కార్యక్రమాలు చేస్తామని ఈకార్యక్రమానికి సహకరిస్తున్న స్థానిక ప్రజాప్రతినిదులకు పట్టణ ప్రజలకు అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులకు ప్రతి ఒక్కరికి ఫైనాన్స్ అసోసియేషన్ తరపు నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, డాక్టర్ పుల్లారావు ఈ కార్యక్రమంలో రిటైర్ట్ లెక్చరర్ లింగయ్య, మందడి నర్సిరెడ్డి, ఫైనాన్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు గాదె శంకర్‌రెడ్డి, లీగల్ అడ్వైజర్ ఐతరాజుమోహన్ కార్యదర్శి వల్లందాసు కోటయ్య కార్యవర్గ సభ్యులు రాచకొండ వెంకటేశ్వర్లు, కమ్మంపాటి నరసింహ చిట్టిమల్ల జానయ్య, దశరథ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి కృషి చేస్తా



**త్రిపురారం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

కన్న ఊరి రుణం తీర్చుకునేందుకు తనవంతుగా కృషి చేస్తానని బిజెపి మండల కార్యదర్శి దామెర సంతోష్ అన్నారు. మండలంలోని పెద్ద దేవులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల నల్లకంటిగూడెం వాటర్‌ట్యాంక్ నుండి ఐలాపురం వెళ్లే లిఫ్ట్ కెనాల్ రోడ్డుకు ఇరువైపులగల కంప చెట్లను బిజెపి మండల కార్యదర్శి దామెర సంతోష్ తన సొంత ఖర్చులతో జెసిపితో శుక్రవారం తొలగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామస్తులు, లిఫ్ట్ కెనాల్ రైతుల కోరిక మేరకు రహదారికి ఇరువైపుల కంపచెట్లు అలుముకుపోవడంతో రాకపోకలు ఇబ్బంది అవుతుందన్నారు. అందుకే పార్టీ పరంగా తనవంతు ఈ కంపెట్ల కార్యక్రమాన్ని తొలగింపు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి సింగం జ్యోతి, గండికోట గోపి, అల్లాని జగదీష్, వెంకన్న, గోవింద్, శోభన్‌బాబు, కోటిసాయి, విష్ణు, మల్లయ్య, పవన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ శంకర్



**త్రిపురారం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

దేశంలో కోవిడ్ పాజిటివ్ కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ అర్.శంకర్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా అయన మాట్లాడుతూ కోవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా ప్రాథమిక అరోగ్య కేంద్రంలో రోజుకు 15 నుండి 20 కోవిడ్ పరీక్షలను జరుపుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు పాజిటివ్ నమోదు కాలేదని, అయన ఇప్పటికి నిర్లక్ష్య వహించకుండా ప్రజలు భౌతిక దూరం పాటించడంతో పాటు సమూహాలలో మాస్కులు లేకుండా తిరగవద్దని, జలుబు, గొంతు నొప్పి, దగ్గు, జ్వరం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక అరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఈ మేరకు గ్రామాల్లో వైద్య, అరోగ్య సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేస్తుందన్నారు అయన వెంట సిహెచ్‌ఓ తావునాయక్, గోపాల్‌రెడ్డి ఉన్నారు.

# వడగండ్ల వానకు నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం



**గుర్రంపోడ్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

మండలంలోని కొప్పోలు మరియు బొల్లారం, నడికుడ గ్రామాలలో మంగళవారం కురిసన వడగండ్ల వానకు నష్టపోయిన కుటుంబాలకు ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి ఆర్థిక సాయంతో కొప్పోలు గ్రామపంచాయితీలో శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్ ఆధ్వర్యంలో నష్టపోయిన కుటుంబాలకు ఇంటింటికి తిరగి వారికి మనోధైర్యాన్ని నింపుతూ నగదు రూపన వారికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ ఇల్లు నష్టపోయిన వారికి ఇండ్లు మంజూరు చేయటంతో పాటు వ్యవసాయపరంగా దెబ్బతిన్న వారికి పంట నష్టాన్ని అంచనా వేయించి ప్రభుత్వ పరంగా వారికి నష్టపరిహారం అందించేలా కృషి చేస్తామని ఎవరు ఆందోళనకు గురి కావద్దని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి తిరుగుడు జ్యోతి లింగారెడ్డి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బలుగూరి నగేష్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఎస్కే సైదిమియా ఉప సర్పంచ్ పగిళ్ళ లాలయ్య వెంకటాపురం, అచ్చాలు, బైరెడ్డి సత్యనారాయణ, మేకల వెంకన్న ముదిరాజ్, నల్ల శ్రీరాములు, మారపాక గిరి, బొడ్డుపల్లి శ్రీను, గోగు రమేష్, వెంకటాపురం కొండల్, బొడ్డుపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

**గుర్రంపోడ్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

గుర్రంపోడ్ మండలంలోని పాల్వాయి గ్రామానికి చెందిన గిరిశ్రీనుగౌడ్ కుమార్తె వీణ కుమారుడు అభినయ్‌ల పట్టువస్త్రాలంకరణ మహోత్సవం మల్లెపల్లిలోని ఫంక్షన్‌హాల్‌లో జరగగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగరాజు, వెంకటేశ్వర్లు, గుడి చైర్మన్ మాచిన కొండల్‌రెడ్డి, ఉప సర్పంచ్ గిరి రమేష్, గట్టుపల్లి కరుణాకర్‌రెడ్డి, నేలపట్ల అంజి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తి ప్రపత్తులతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

**కేతేపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**




పరిశుద్ధ సిలువ మార్గం (గుడ్‌ఫ్రైడే) ఉదయం 7 గంటలకు విచారణ గురువులు ఫాదర్ ఎం.ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో గ్రామ పురవీధులలో ఫాదర్ జి. శ్రవణ్ మరియు ఫాదర్ రంజిత్ సిలువను మోయుచుండగా, గ్రామ క్రైస్తవ భక్తులు భక్తి ప్రపత్తులతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గుడి పద్దమనుషులు పసల ఆరోగ్యం, మాదాను విజయ రాజు, మాదాను బాలస్వామి, పోలిశెట్టి జోజప్ప, పసల జోజప్ప, బందాజోసెఫ్ జయరాజు, కాటా విజయపాల్, గుద్దింటిరాయప్ప, గంగారపు శౌరి, కాకుమాను విజయ్‌కుమార్ మరియు పసల ధనరాజులు సిలువ మార్గాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ఇఫ్తార్ విందు

**చండూరు,7ఏప్రిల్ , ప్రభాతవార్త:**

చండూరు కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు వడ్డేపల్లి బాస్కర్ సాగర్ ఆధ్వర్యంలో శుక్రవవారం స్థానిక మసీద్‌లో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ రంజాన్ మాసం అనేది ముస్లీంలకు పవిత్రమైన మాసం అని అన్నారు. రంజాన్ పండుగను హిందూ ముస్లీంలు స్నేహ పూర్వకంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లెట్ల మారయ్య, సాగర్, బొమ్మకంటి శేఖర్, మల్దూర్ దేవా, కర్నాటి శ్రీనివాస్, బుష్పాక శంకర్, సము, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి విరాళం

**దేవరకొండ,7ఏప్రిల్,ప్రభాతవార్త:**



మండలంలోని సూర్యతండా గ్రామ పంచాయితిలోని బాన్యవావోజి తండాలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కర్నాటిపల్లి ఎంపిటిసి, అఖిల భారత ఆదివాసి కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్‌నాయక్ 50వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు, దేవాలయ కమిటి అభ్యర్థన మేరకు ఈ సహాయం అందించినట్లు తెలిపారు. దేవాలయాలు ఆధ్యాత్మిక చింతనకు , జ్ఞానమార్గానికి దీపికలన్నారు. కార్యక్రమంలో అంగోతు రమేష్, రవి, నేనావత్ జైపాల్, బావోజి కిషన్, దాస్య, లాలు, వినోద్‌కుమార్, సురేష్, మణిపాల్ , తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కిట్ల పంపిణీ

**మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**



జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ మునీర్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం 50మంది పేద ముస్లీంలకు రంజాన్ కిట్లను నాగార్జున విద్యాసంస్థ చైర్మన్ అనుముల మధుసూదన్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ తన పూర్వ విద్యార్థి మునీర్ అన్ని వర్గాల ప్రజలకు వైద్యపరంగా, సామాజికపరంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హమీద్‌షేక్, ఎఎస్ఐ పల్లె కిశోర్, నరిసింహ, సంజీవరెడ్డి , సందీప్, సుదర్శన్‌రెడ్డి, జాజుల కృష్ణ, షేక్ అమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీ బలగం

## ఆత్మీయ సమ్మేళనంలో ఎంఎల్ఎ నోముల భగత్

మాడ్గులపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

దేశంలోని ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ దక్కుతుందని సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్న ఏకైక నాయకులు సిఎం కెసిఆర్ మాత్రమేనని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎంఎల్ఎ నోముల భగత్ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆస్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ల ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ ఆధ్వర్యంలో మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఎల్ఎ భగత్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, కెటిఆర్ కిట్, రైతుబంధు, రైతుభీమా, ఆసరా పింఛన్లు, దళితబంధు, మిషన్ భగీరథలాంటి సంక్షేమ పథఖాలు ప్రవేశపెట్టిన బంగారు తెలంగాణ నిర్మాత భవిష్యత్ భారతదేశ



నేత కెసిఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు లేదు బిజెపికి క్యాడర్ లేదని గతంలో 2014ముందు పాలించిన నాయకులు ఏనాడు ప్రజల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రతిపక్ష నాయకులకు పదవులు తప్ప అభివృద్ధి మీద ధ్యాసేలేదని 35 సంవత్సరాలుగా ఎంఎల్ఎగా గెలిచిన జానారెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏమిలేదన్నారు. గ్రామాలలో ప్రతిపక్ష నాయకులకు ప్రజలకు ఓట్లు అడిగే హక్కులేదని అందరికి 2014లో తెలంగాణ వస్తే నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 2018లో వచ్చిందని 2018లో కెసిఆర్ ఆశీర్వాదంతో నోముల నర్సింహయ్య గెలిచిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధికి అడుగులు పడ్డాయన్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థి అని చెప్పుకునే జానారెడ్డి 18శాఖలకు మంత్రిగా చేసి నియోజకవర్గాన్ని ఏమా త్రం అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. సిఎం కెసిఆర్ సహకారంతో మాడ్గులపల్లి మండలంలో 10 గ్రామపంచాయితీ పరిధిలో రూ.7.5కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులుచేపట్టే కెసిఆర్ సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రతిపక్ష నాయకులు కెసిఆర్ని మెచ్చుకోకపోవడం వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. బిఆర్ఎస్



పార్టీ పథకాలు లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ గలంవిప్పితే బిజెపి, కాంగ్రెస్ పార్టీ వాళ్ల గ్రామాల్లో తిరగడానికి ధైర్యం చేయలేరని దేశం చూపు తెలంగాణ వైపు ఉందని దేశానికే అన్నం పెట్టే తెలంగాణ రైతులు నూకలు తినాలా అని ప్రశ్నించారు. బిజెపి రైతులను చిన న్నచూపుచూస్తుందని మోడీ వైఖరిని ఎండగట్టాలన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని గడపగడపకు అందిస్తున్న కెసిఆర్ను ఎదుర్కొనే దమ్ము బిజెపికిలేక బిఆర్ఎస్ నాయకులపై ఈడి, సిబిఐ దాడులు చేయిస్తుందన్నారు. వచ్చే తెలంగాణ ఎన్నికల్లో 100కు పైగా బిఆర్ఎస్కు సీట్లు రావడం ఖాయమని కాంగ్రెస్, బిజెపికి ఓటు వేస్తే రైతుబంధు, రైతుభీమాలాంటి పథకాలను కట్ చేస్తారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు గడపగడపకు ప్రచారం చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని భరోసా కల్పించారు. ప్రజల దీవెనలతో మరో అవకాశం ఇస్తే మీ ఇంటి పెద్దకొడుకులా పనిచేస్తానన్నారు. కాంగ్రెస్, బిజెపిలను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని గత ప్రభుత్వాల హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యమని ఎంఎల్ఎ భగత్ తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ ఛైర్మన్ ఇస్లావత్ రాంచందర్నాయక్, జడ్పిటిసి ఛైర్మన్ ఇరిగి పెద్దసైదులు, జడ్పి కో ఆప్షన్ మోసిన్ అలీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర మాజీ ఆప్కాబ్ ఛైర్మన్ యడవెల్లి విజనేయందర్ రెడ్డి, డిసిసిబి జిల్లా డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మార్కెట్ ఛైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జవాజీ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చేకూరి హనుమంతరావు, ఎంపిపి సలహాదారులు పోకల రాజు, బొల్లం రవి, మండల పార్టీ అధ్యక్షుడు బాబయ్య, పగిళ్ల సైదులు, మాజీ మార్కెట్ వైస్ ఛైర్మన్ పిచ్చిరెడ్డి, ఎంపిటిసి రజిత నరేందర్, సర్పంచులు కాటేపల్లి సరితవెంకన్న, జూలకంటి పద్మశ్రీనివాసరెడ్డి, చామంతి నరసింహ, రాంచం ద్రమమ, అనిత వెంకన్న, నేర్మటి వెంకటరెడ్డి, మార్కెట్ వైస్ఛైర్మన్ మెరుగు రామలింగయ్య, వెలుగు రవి, మార్కెట్ డైరెక్టర్లు షేక్ ఖాసీం, దిలీప్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు కాటేపల్లి కొండల్, కృపాకర్, పోతురాజు రాములు, ఎల్లబోయిన శేఖర్, బూర జనార్ధన్, నాగరాజు, ఊర రమేష్, మల్లేష్, నాగరాజు, నాయకులు సంద్రాల నాగరాజు, జోగు నగేష్, పోలగాని కృష్ణ, గ్యార సాయిలు, తవిటిసైదులు, లక్ష్మణ్, కూన్రెడ్డి వెంకన్న, కాటేపల్లి కొండల్, జాన్ కుమార్, మల్లేష్ గౌడ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# సివిల్ సప్లయ్ కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేయాలి

హుజూర్నగర్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త



గోదాములలో పని చేసే సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులకు వెంటనే గుర్తింపు కార్డులు అందజేయాలని హుజూర్నగర్ నియోజకవర్గ ఐఎన్టియుసి అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్యగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సివిల్ సప్లయ్ గోడౌన్స్ ఆవరణలో సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐఎన్టియుసి అనుబంధ సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల యూనియన్ అధ ్యక్షులు తోట లక్ష్మయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గురవయ్య మాట్లాడుతూ ఆరోగ్యభద్రత కార్డులు మంజూరు కొరకు చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి వలన కార్మికులకు అందే ఫలాలు, కార్మికులకు అవగాహన కల్పించకపోవడం వలన కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాయల వెంకన ్న, శీలం వీరబాబు, పిట్ట శ్రీను, పంగ జానకి, ముల్కలపల్లి నర్సింహారావు, చింతకాయల నాగరాజు, శీలం కిష్టయ్య, గోవింద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ ప్లాంట్లో ప్రమాదం

దామరచర్ల ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మండలంలోని వీర్లపాలెం వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ప్రాజెక్ట్వద్ద శు క్రవారం జరిగిన ప్రమాదంలో రాజేష్కుమార్ (28) అక్కడికక్కడే మృతిచెందగా, మరో కార్మికుడు తీవ్రంగాగాయపడటంతో మెరుగైన చికిత్స అందించేందుకు హుటాహుటిన హైద్రాబాద్ తరలించినట్లు సమాచారం. బీహార్కు చెందిన వలస కార్మికులు బాయిలర్ చిమ్నిపై పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడిపోవడంతో తీవ్రగాయా లపాలై అక ్కడే చనిపోయాడు. తీవ్రగాయాలపాలైన మరొకరిని కాంట్రాక్ట్ యాజమాన్యం హైద్రాబాద్కు తరలించినట్లు సమాచారం. కాగా ఈ విషయం వెల్లడించేందుకు వైటిపిఎస్ అధికారులు గోప్యత పాటిస్తుండగా స్థానిక ఎస్ఐను వివరణ కోరగా సంఘటన జరిగిన మాట వాస్తవమైనప్పటికీ ఇంత వరకు తమకు ఫిర్యాదు అందలేదని ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

# ఆలయంలో ఘనంగా కళ్యాణ బ్రహ్మోత్సవాలు

హుజూర్నగర్రూరల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో గురువారంరాత్రి నిత్య హోమ కార్య క్రమాలు ముగిసాయి. తదుపరి శ్రీస్వామివారికి ఎదుర్కోళ్ల మహోత్సవం జరుపుకొని కళ్యాణ వేదికనందు గురువారం అర్ధరాత్రి 2 గంటల వరకు జన సందోహాల మధ్య శ్రీవేణుగోపాలస్వామి రుక్మిణి, సత్యభామ సమేతంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యజ్ఞాచార్యులు ముడుంబై పవన్కుమారాచార్యులు జరిపించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం మహా అన ్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 3వేల మంది పాలొ ్గని అన ్నప్రసాదాలను స్వీకరించారు. అన ్నదాన కార్యక్రమానికి భక్తులు వస్తురూపేనా, ధనరూపేనా విరాళాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ ్య అతిధులుగా స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు, జడ్పి టిసి కొప్పుల సైదిరెడి ్డ, గ్రామ సర్పంచ్ షేక్ సలీమా రంజాన్లు స్వామివారిని దర్శించుకున్నారు. గోపాలపురం గ్రామ సర్పంచ్ శాసనాల నాగసైదులు, ఎంపిటిసి చీకూరి రాజారావు శ్రీస్వామివారికి వార్షికంగా పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అలాగే మంత్రిప్రగడ వెంకటేశ్వరరావు దంపతులు దేశ్ముఖ్ అరుణ్కుమార్ దంపతులు శ్రీస్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపిలక్ష్మణరావు, ఆలయ ఛైర్మన్ గండు సైదులు, ధర్మకర్తల మండలి సభ్యులు బండ్ల పవన్కుమార్, ఆకుల గురవయ్య, గువ్వల రామకృష్ణ, పార్తనబోయిన మట్టపల్లి, సురభి కుశేలు, నందిగామ అంజమ్మ, ముడుంబై శ్రీనివాసాచార్య లు,



సింగరాయాచార్యులు, శేషాచార్యులు, అనంతాచార్యులు, సప్తగిరిచార్యులు, మధుసూదనాచార్యులు, ఆలయ అర ్చకులు మనోహరాచార్యులు, మాడుగుల, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, వై.కిరణ్గౌడ్, వై.రమేష్, వై.ఉపేందర్ తదితర సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

మఠంపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మండలవ్యాప్తంగా గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ భక్తులు శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలవ్యాప్తంగా ఉన్న వివిధ చర్చిలలో ఏసుక్రీస్తు శిలువ మార్గాన్ని కన్నులకు కట్టినట్లు చూపించారు. మండలకేంద్రంలోని శుభవార్త చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం మండలకేంద్రంలోనిప్రధానరహదారి వద్ద నుండి చర్చి వరకు ఏసుక్రీస్తు శిలువ మార్గం నడిచింది. కందుల కిరణ్కుమార్రెడ్డి ఏసుక్రీస్తుగా వేషధారణలో శిలువను మోశాడు. వందలాదిగా క్రైస్తవ భక్తులు



ప్రార్ధనా గీతాలు ఆలపిస్తూ వెళ్లారు. అనంతరం చర్చిలో చర్చి ఫాదర్ మార్టిన్ పసల ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు.

# మరమ్మత్తు పనులు ప్రారంభం

బీబీనగర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం మహదేవపురం-జమీలాపేట రోడ్డు మరమ ్మత్తు పనులు శుక్రవరం సర్పంచు దేవరకొండ వేణుగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్రెడ్డి సహకారంతో రోడ్డు మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వెంగల భూపాల్రెడ్డి, ప్రతాప్రెడ్డి, ఆకుల బాలక్రిష్ణ, ఎలిమినేటి స్వామిరెడ్డి, గాండ్ల అశోక్, మునిగాల గంగయ్య, మునిగాల గోపాల్, పచ్చిమట్ల వంశీగౌడ్, వెంగల భాను ప్రకాష్రెడ్డి, సప్పిడి సంతోష్ తదితరులున్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన దివ్యాంగుల నాయకులు

బీబీనగర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

కెతెలంగాణ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావును ఆయన నివాసంలో శుక్రవారం దివ్యాంగుల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్రంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. వికలాంగుల శాఖకు బడ్జెట్ పెంచాలని, దివ్యాంగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఆరోగ్య శాఖలో బ్యాక్ లాగ్ పోస్టులు వికలాంగులకే ఇవ్వాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మెరుగు శివక్రిష్ణ, యాదాద్రి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు తదితరులున్నారు.



## నూతన అధ్యక్షులకు ఘన సన్మానము

చౌటుప్పల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

చౌటుప్పల్ బ్లాక్, మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహగౌడ్‌లను రాజీవ్ స్మారక భవన్‌లో శుక్రవారం పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చిక్కా నర్సింహ, జిండ్రు అంజిరెడ్డి, ముప్పిడి సైదులుగౌడ్, గోపి సుధాకర్, నల్ల నర్సింహ, బత్తుల శ్రీహరి, ఎం.ఎ.ఖయ్యూం, దోర్నాల శ్రీనివాస్; కేతరాజు అచ్చయ్య, గుండు నర్సింహ, వెంకటేష్, బీమిడి ప్రదీప్, మేకల దేవేందర్‌రెడ్డి, కడగంచి వెంకటేశం, పాలమాకుల నర్సింహ, మునుకుంట్ల రాజు, పన్నాల రాజారెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, నీలు నాయక్, శంకర్, చరణ్, వెంకటేశం, భార్గవ్, ఊదరి శ్రీనివాస్, చంద్రయ్య, విక్రమ్, దాన్‌రెడ్డి, యాస నర్సింహారెడ్డి, రాఘవరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.



## జాతీయ పంచాయతీ రాజ్ పురస్కారాలలో అగ్రభాగాన తెలంగాణా

సూర్యాపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:



సూర్యాపేట మహిళా చైతన్యానికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. మంత్రి జగదీష్‌రెడ్డి దత్తత గ్రామం ఏపూర్‌కు జాతీయ పురస్కారం ప్రకటించారు. జాతీయ స్థాయిలో మొత్తం 27 అవార్డులు ప్రకటిస్తే అందులో 13 సాధించుకున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డును నమోదు చేసుకుంది. యావత్ భారతదేశంలో అతిపెద్ద రాష్ట్ర ఉత్తరప్రదేశ్, తమిళనాడు, అస్సాం, అండమాన్ నికోబార్ దివులకు ఒక్కోటి రాగ, తెలంగాణ తరువాత అతి చిన్న రాష్ట్రంగా ఉన్న కేరళకు 4, జమ్ముకాశ్మీర్‌కు 3, ఒడిస్సా 3, మహారాష్ట్ర కు 3 అవార్డులు దక్కాయి. అదే విధంగా 13 అవార్డులు దక్కించుకుని నెంబర్ వన్ స్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన నాలుగు గ్రామపంచాయితీలు మొదటి ర్యాన్క్ సాధించగా, రెండవ స్థానంలో రెండు గ్రామ పంచాయితీలు, మూడవ స్థానంలో మరో మూడు గ్రామ పంచాయితీలు పురస్కారాలు పొందాయి

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



మందమర్రి, ప్రభాతవార్త

పట్టణంలోని పలు చర్చిలలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని సిఎస్ఐ చర్చి పాస్టర్ రెవ.బంటు జెర్మియా ఆధ్వర్యంలో చర్చిలో మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ధ్యానించారు. మానవాళి రక్షణ కోసం యేసుక్రీస్తు సిలువలో తన ప్రాణాలను త్యాగం చేశారని, దీంతో మానవాళి రక్షింపబడ్డారన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఇతరుల ఎడల ప్రేమ, జాలి, దయ కలిగి ఏసుక్రీస్తు అడుగు జాడలలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, మహిళలు, అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టు కోసం ఏప్రిల్ 18 నుంచి సిపిఐ పాదయాత్రలు

### నెల్లికంటి సత్యం

చౌటుప్పల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టుల కోసం సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 18 నుంచి పాదయాత్రలు చేపట్టినట్లు సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జీ నెల్లికంటి సత్యం అన్నారు. చౌటుప్పల్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పార్టీ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల పంపకీలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వాటా తేల్చకుండా ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఈ ప్రాంతంలో పాదయాత్రలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 18న చౌటుప్పల్‌లో ప్రారంభమైన పాదయాత్ర మే 5న చండూరు సభతో ముగియడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాదయాత్రకు తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, కురుమిద్దె శ్రీనివాస్, వీరస్వామి, ఉడుత రామలింగం, ఎస్.ఎ.రహమాన్, పిల్లి శంకర్, బద్దుల సుధాకర్ యాదవ్, కొండూరు వెంకటేశం, అంజయ్య, నర్సింహ, భిక్షపతి, అంజయ్య, యాదయ్య, పాండు, పాపయ్య, బుచ్చయ్య, కృష్ణ, భాస్కర్ తదితరులున్నారు.



# కాంగ్రెస్ పార్టీని నష్టపరిచే చర్యలు మానుకోవాలి

### చర్యలు మానుకోవాలిడమ్మీ ఇంచార్జీపై అధిష్టానంకు ఫిర్యాదు చేస్తాం

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ఏకపక్ష నిర్ణయాలతో మండల కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక చేయడం సరైంది కాదని, పార్టీకి నష్టపరిచే చర్యలు మానుకోవాలని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ కృష్ణారెడ్డి ఒంటెద్దు పోకడలతో పార్టీకి నష్టం జరిగే ప్రమాదముందన్నారు. ఈ విషయంపై అధిష్టానంకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో చిలువేరు కృష్ణ, చిలుకూరి అంజయ్య, బందుల బాలక్రిష్ణ, మైలారం రాములు, చిలివేరు నర్సింహ, అంది నరేష్, బైకని నరేందర్, బోయిని నర్సింహ, రత్తుపల్లి యాదయ్య, మల్లేశం, దానయ్య, రమేష్, వెంకటయ్య, విజయ్, లింగస్వామి, నర్సిహ, వీరస్వామి, సోమయ్య, లింగస్వామి, నగేష్, లింగస్వామి, గుత్తా రవీందర్‌రెడ్డి, గాలయ్య, శీతయ్య తదితరులున్నారు.



## నెల్కి వెంకటాపూర్‌లో ఘనంగా ఆరాధనలు

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త

గురువులు రె.యస్.వరప్రసద్ రావు ఆధ్వర్యంలో దండేపల్లి మండలంలోని నెల్కి వెంకటాపూర్ గ్రామంలో గుడ్‌ఫ్రైడే ఆరాధనలు ప్రతి ఏటా యేసు సిలువ మరణాన్ని జ్ఞాపకం చేసుకొని గుడ్‌ఫ్రైడేగా జరుపుకుంటారు. ఈ ఆరాధనలో భాగంగా ప్రపంచానికి ప్రేమ, క్షమాపణ, శాంతి నేర్పింది క్రీస్తు ఒక్కడే అని, ఆయన మార్గాలు ఆచరిస్తే ఏ గొడవలు, విద్వేషాలు, కలహాలులాంటివి మనుషుల్లో ఉండవని గురువులు వరప్రసాద్ రావు బోధించారు. ఈ ఆరాధనలో స్థానిక సంఘస్తులు చిన్నలు, పెద్దలు సంతోషంగా పాల్గొని ఆరాధన అనంతరం చెర్చి వద్దనే భోజనాలు చేసి ఉపవాసం ముగించుకోవడం జరిగింది.

## యాసంగి వరి కోతలు షురూ

హాజీపూర్, ప్రభాతవార్త

జిల్లాలోని హాజీపూర్ మండలం లోని రబీ సీజన్ వరి కోతలు ప్రారంభ మయ్యాయి. ఆయా మండలాల్లో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకముందే పంట చేతికి రావడంతో రైతులు వరికోత యంత్రాలతో పంట కోతకు సిద్ధమయ్యారు. మండలంలో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 7198 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. ఇప్పటికే మండలంలోని పెద్దంపేట, గొల్లపల్లి, గుడిపేట, నంనూర్, గుడిపేటన, కర్ణమామిడి గ్రామాల్లో వరి పక్వానికి రాగా హార్వెస్ట్ యంత్రాలతో వరి కోతలు చేపట్టారు. మరో వైపు వరికోత యంత్రాల యజమానులు సిండికేట్‌గా ఏర్పడి గంటకు రూ.2500 వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాను ఏర్పాటు చేయకపోతే దళారులు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.1810 ధరను రూ.1600లకు తగ్గించే ప్రమాదం ఉందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అదే సమయంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు దిశగా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# 50వేల రూపాయల అక్రమ కలప పట్టివేత

జన్నారం, ప్రభాతవార్త

50వేల రూపాయలు విలువ గల అక్రమ కలపను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రం పరిధిలోని జన్నారం డివిజన్‌కుచెందినమొర్రిగూడ,కామన్ పెల్లి, దేవునిగూడ, కవ్వాల్ హాస్టల్ తండ, కొత్తూరు పల్లె, నాయకపు గూడ పలు గ్రామాలలో శుక్రవారం రోజున మండల అటవీ అధికారి ఆదేశానుసారం ఎఫ్ఆర్ఓ హఫీజొద్దిన్ ఆధ్వర్యంలో అటవీశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయడంతో అక్రమంగా నిలువ ఉంచిన 23 టేకు చెక్కలు 2 టేకు దుంగలను పట్టుకున్నట్లు పట్టుకున్న కలప విలువ సుమారు 50వేల వరకు ఉంటుందని ఎఫ్ఆర్ఓ హఫీజొద్దిన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవిలోని టేకు చెట్లను నరికి అక్రమంగా దుంగలను తీసుకురావడంగాని ఇండ్లలో నిలువువుంచడం చట్టరీత్యా నేరం అని ఎంతటివారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం: ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల రూరల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)



రాష్ట్రంలో సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గుండ్రాంపల్లి, వెలిమినేడు, పెద్దకాపర్తి, చిన్నకాపర్తి, ఆరెగూడెం, బోయగుబ్బ, బొంగోనిచెరువు, పిట్టంపల్లి, ఏపూరు, పేరేపల్లి, సుంకెనపల్లి గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని వెలిమినేడు శివం గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గ్రామాల్లో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, క్షేత్ర స్థాయిలో పార్టీ పరిస్థితి, ఆత్మీయ సమ్మేళనాలపై చర్చించి మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని క్షేత్ర స్థాయిలో ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, నాయకులు రాచకొండ కిష్టయ్య, కొలను వెంకటేష్‌గౌడ్, సుంకరి యాదగిరి గౌడ్, కొలను సతీష్‌గౌడ్, చెరుకుపల్లి శశిరేఖ మహేష్, తుమ్మల నాగరాజు రెడ్డి, రుద్రారపు భిక్షపతి, మారగోని శివశంకర్, చెరుకు మధు సూదన్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖిల భారత గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా చెరుకు శ్రీనివాస్‌గౌడ్

చిట్యాల రూరల్, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త)



అఖిల భారత గౌడ సంఘం చిట్యాల మండల అధ్యక్షుడిగా మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన చెరుకు శ్రీనివాస్‌గౌడ్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్యగౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు హైద్రాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆయన శ్రీనివాస్‌గౌడ్‌కు శుక్రవారం నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడారు. గౌడ సామాజిక వర్గం, గీత కార్మికులు యువత సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. వారిని అన్ని రంగాలలో ప్రోత్సహిస్తూ అండగా ఉండాలని తెలిపారు. సంఘ నిబంధనలకు కట్టుబడి సంఘం అభివృద్ధికి నిరంతరం పని చేయాలన్నారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జాతీయ కార్యదర్శి మిద్దెల మల్లేశంగౌడ్, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేశగోని శ్రీవాణిగౌడ్, గ్రేటర్ హైద్రాబాద్ ఉపాధ్యక్షులు నందగిరి ఆంజనేయ గౌడ్, నాయకులు పులిపల్పుల ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు ఓబీసీ - ఇంటింటికి బీజేపీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మోత్కూరు (ప్రభాతవార్త):



ఈ నెల 7వ తేదీ నుండి 14వ తేదీ వరకు బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటికి బీజేపీ కరపత్రం వాల్ పోస్టర్‌ను శుక్రవారం మోత్కూర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్యమాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఓబీసీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, దానిలో భాగంగా జాతీయ బీసీ కమిషన్ ఏర్పరచి దానికి రాజ్యాంగ చట్టబద్ధత కల్పించి కేంద్రంలో మంత్రివర్గంలో 27% బీసీలకు స్థానం కల్పించి క్రిమిలేయర్ ఆదాయపరిమితిని పెంచి కేంద్రీయ విద్యాసంస్థల్లో 27% రిజర్వేషన్లు అమలుపరిచి ఓబీసీ విద్యార్థులకు కేంద్రం నుండి స్కాలర్షిప్పులు ఇచ్చుకుంటూ ఉన్నత చదువుల కోసం బ్యాంకు రుణాలు అందజేస్తూ బలహీన వర్గాల కోసం ఆయుష్మాన్ భారత్ పథకం కింద రూ.5లక్షల ఆరోగ్య భీమాను కల్పిస్తూ ఎన్బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీసీలకు స్వయం సమృద్ధి ఉపాధికి తోడ్పాటునిస్తూ ఇంకా అనేక సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సందర్భంగా వాటిని ఓబీసీలు పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్టెంకర్ కృష్ణ, ఓబీసీ మోర్చా మోత్కూరు పట్టణ, మండల అధ్యక్షులు ముత్తినేని తిరుమలేష్, రాదారపు మల్లేశం, బీజేపీ నాయకులు గౌరు శ్రీనివాస్, బీజేపీ మోత్కూర్ మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు భయాన్ని రాజు, సజ్జన మనోహర్, చేకూరు మల్లేష్, లక్ష్మణ్, యాకు వెంకన్న, శ్యాంసుందర్‌రెడ్డి, టంగుటూరి వెంకన్న పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

కోదాడ రూరల్, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త



ఈ నెల 16న కోదాడ పట్టణంలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సీనియర్ నాయకులు, ఆత్మీయ సమ్మేళనం ఇంచార్జి వెంపటి మధుసూదన్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని 6వ వార్డులో వార్డు ఇంచార్జి నాగిరెడ్డి శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. నాగిరెడ్డి శ్రీధర్ మాట్లాడుతూ తమ వార్డు నుండి ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో కార్యకర్తలను తరలించేందుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో చిత్తలూరి ముత్తయ్య, గుండపునేని రవి, పల్లా వెంకటేశ్వర్లు, తీర్థాల నర్సింహారావు, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి సేవలో సుదిరంజన్‌మిశ్రా

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త :

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యునల్ ఆఫ్ మెంబర్ రంజన్ మిశ్రా కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ముందుగా రంజన్ మిశ్రా కుటుంబసభ్యులు శ్రీస్వామి వారి మందిరాన్ని వీక్షించి పరిశీలించారు. అనంతరం శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి అంతరాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన అర్చకులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.



## నేడు చిట్యాలలో ఆగనున్న వందేభారత్ రైలు

చిట్యాల రూరల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త



భారత ప్రధాని నరేంద్ర మోదీ నేడు సికింద్రాబాద్‌లో ప్రారంభించి జాతికి అంకితం ఇవ్వబోయే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు చిట్యాలలో 12:00-12:30 గంటల మధ్యలో ఆగుతుందని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిట్యాల మండలం లోని ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు ఈ రైతులు చూసేందుకు, స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ రైలు నల్లగొండ మీదుగా పోవడం వలన ఈ ప్రాంత ప్రజలకు తిరుమల వెంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు, ప్రయాణికులకు ప్రయాణం సులభతరం, వేగవంతం అవుతుందన్నారు. నరేంద్ర మోదీ పేద ప్రజల సంక్షేమానికి నిరంతరం ఆలోచిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఒక పేద కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి కాబట్టే పేదల అవసరాలు తీరుస్తున్నాడని పేర్కొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

చిట్యాల రూరల్, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సీఎం సహాయనిధి ఆపద సమయంలో ఆదుకుంటున్నాయని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఈదుల యాదయ్యకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ. 60 వేల చెక్కును గ్రామంలోని తన స్వగృహంలో ఆయన లబ్దిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ధరఖాస్తులు చేసుకున్న బాధితులకు సీఎం సహాయనిధి మంజూరు చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సీఎంఆర్ ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి రమేష్, రాచమల్ల వెంకన్న పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలి

### -సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

మోత్కూరు (ప్రభాతవార్త):

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం, రాగిబావి సీపీఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం ఎన్నమ్ వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రైతు రుణ మాఫీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి లాంటి అనేక హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. పొద్దంతా పనిచేసిన పూట గడవని పరిస్థితిలో ఉన్న నిరుపేదలు, ఇండ్లు లేక గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారని, ఇండ్లులేని ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు గడిచినామోత్కూరు మండలంలో ఒక్క ఇల్లు కట్టించింది లేదని, ఇప్పుడు మాటను మార్చి, స్థలం ఉన్నవారికి రూ.3 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం, అమలులో జాప్యం చేస్తుందని మండిపడ్డారు. ఇంటి స్థలం లేనివారికి, స్థలంలతోపాటు, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.3లక్షలను వెంటనే అమలు చెయ్యాలని కోరారు. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చెయ్యాలని, దళిత బంధు ప్రతి దళిత కుటుంబానికి అందించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, దడిపల్లి ప్రభాకర్, మెండు శేఖర్‌రెడ్డి, ఎన్నం కమలమ్మ, గణగాని అండమ్మ, బాసాని కృష్ణయ్య, మదనాచారి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యావత్ భారతదేశం ముఖ్యమంత్రి కెసిఆర్ కొరకు నిరీక్షణ

**ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలి**

**దేశ రాజకీయాల్లో కీలకం కానున్న కెసిఆర్ పాత్ర**

**బిఆర్ఎస్ సర్కార్ ప్రతిసంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**నియోజకవర్గంలో పకడ్బందీగా సంక్షేమ పథకాల అమలు**



*కొండమల్లేపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి విజయఢంకా మోగించేందుకు బిఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు సమన్వయంతో పనిచేసి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని దేవరకొండ శాసనసభ్యులు, నల్లగొండ బిఆర్ఎస్ అధ్యక్షుడు రవీంద్రకుమార్, నల్లగొండ జడ్పి ఛైర్మన్ బండా నరేందర్ రెడ్డిలు పిలుపునిచ్చారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో విజయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా రవీంద్రకుమార్, బండా నరేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. అంతకుముందు మార్కెట్ యార్డు నుంచి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ..తెలంగాణలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ అని, దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. నేటికీ గుజరాత్ రాష్ట్రంలో ఆరుగంటల కరెంటు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. దేశప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దిక్కులేని పార్టీగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో 2014సంవత్సరానికి ముందు ఆకలిచావులు ఉండేవి. నేడు కెసిఆర్ పాలనలో రాష్ట్రంలో ప్రజలు మూడు పూటలు కడుపు నింపుతున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత విద్యుత్ 24గంటలు అందిస్తున్నామన్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. తెలంగాణలో రైతులు పండించిన పంటలు కేంద్రం కొనకుండా ఇబ్బందులు పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కోటి నలభై లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్రం పండించిందని తెలిపారు. భారతదేశం మొత్తం తెలంగాణవైపు చూస్తుందన్నారు. మోడీ భారతదేశానికి, తెలంగాణ ప్రాంతానికి చేసింది ఏమిలేదని బిజెపిపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కి అండగా నిలవాలని కోరారు. మోడీ దుర్మార్గాలను నిలువరించేందుకు టిఆర్ఎస్ బిఆర్‌గా రూపాంతరం చెందిందన్నారు. యావత్ భారత్ దేశం ముఖ్యమంత్రి కెసిఆర్ కోసం నిరీక్షిస్తుందన్నారు. మహారాష్ట్రతో సమా యావత్ భారతేదశంలోని రైతాంగం, రైతు సంఘాల ప్రతినిధులు బిఆర్ఎస్‌లో చేరేందుకు బారులు తీరుతున్నాయన్నారు. ఇప్పటికే మోడీకి వ్యతిరేకంగా మహారాష్ట్రలో విప్లవం రైతు మొదలైందని అది మధ్యప్రదేశ్‌మీదుగా ఉత్తరప్రదేశ్‌కు చేరుకొని అక్కడ తిరుగుబాటుకు శంఖారావం పూరిస్తున్నారన్నారు. రైతు భీమా కోసం తెలంగాణ రాష్ట్రాన్ని ఆనుకొని ఉన్న సరిహద్దు రాష్ట్రాలు మహారాష్రట , కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన రైతాంగం గుంట, అరగుంట భూములు కొనుగోలు చేయడంతోపాటు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్‌ను పొందేందుకు వీలుగా బోర్లు వేసుకుంటున్నారని ఆయన వెల్లడించారు. బిజెపి ఏలుబడిలో దేశంలో దారిద్ర్యం విలయతాండవం చేస్తుందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా మోడీ ఏలుబడిలో సుదీర్ఘకాలం ఉన్న గుజరాత్‌లో దారిద్ర్యం ఆరున్నర శాతం నుంచి ఎనిమిదిన్నర శాతానికి పెరగడమే ఇందుకు అద్దం పడుతుందన్నారు. 27రాష్ట్రాలలో ఇప్పటికీ ఒక్కపూట పస్తులు ఉంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కపూట బోజనాలకే పరిమితమయ్యి దేశంలో పస్తులుంటున్న వారి శాతం 35నుంచి 40శాతానికి చేరకుందన్నారు. సరిహద్దులో ఉన్న పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లకంటే మన దేశంలో అందులో మోడీ పాలనలో దారిద్ర్యం పెరిగిపోయిందన్నారు. నియోజకవర్గంలో ప్రజా సంక్షేమ పథకాలే పకడ్బందీగా అమలవుతున్నాయంటూ కితాబిచ్చారు. దేవరకొండ నియోజకవర్గంలో మళ్లీ గెలుపొందడం ఖాయమని, మళ్లీ గులాబీ జెండాను ఎగురవేసేందుకు



బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కృతనిశ్చయంతో అంకితభావంతో పనిచేస్తున్నాయని కోరారు. దేశరాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించిన కెసిఆర్ పాత్ర కీలకం కానుందని అన్నారు. ఆత్మీయ సమ్మేళనాలు పార్టీ శ్రేణుల్లో ఐక్యతను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. మోడీ హటావో..దేశ్‌కో బచావో నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. అబ్‌కీ బార్..కిసాన్ కీ సర్కార్ నినాదతో జాతీయ రాజకీయాల్లోకి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశించారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేస్తాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న ప్రతీసంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు కార్యకర్త ప్రధానపాత్ర పోషించాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కులాలు, మతాల మధ్య చిచ్చు రగిల్చేందుకు ప్రయత్నాలు చేసేందుకు కొందరు వస్తారని వారిని నమ్మవద్దని కోరారు. శ్రుతిమించుతున్న బిజెపి దుర్మార్గాలను బిఆర్ఎస్ శ్రేణులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు ఉన్న శక్తిసామర్థ్యాలు ప్రత్యర్థులకు ఏముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్ధేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరెక్కడా అమలుకావడం లేదన్నారు. ఈనెల 20వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పార్టీ శ్రేణులంతా ఎక్కడికక్కడ ఎండగట్టలని సూచించారు. సిబిఐ, ఈడి, ఐటి దాడులను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రజలకు వివరించాలని ప్రజలు తెలియజేయాలని కోరారు. అనంతరం బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలకు సంబంధించి ముఖ్యమంత్రి కెసిఆర్ అందించిన పరిస్థితులు, రాష్ట్ర ఏర్పడ్డాక మారిన ముఖచిత్రం వంటి అంశాలను స్పృశించుకుంటూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానాన్ని కార్యకర్తలకు అర్థమయ్యే విధంగా వివరించారు. బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు ముగిసిన తర్వాత ఈనెల 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ నిర్ణయించిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ పిలుపుమేరకు వచ్చే నెల 27న ప్రతి గ్రామంలోని వార్డుల్లో జెండా పండుగ ఘనంగా నిర్వహిస్తామని రవీంద్రకుమార్ తెలిపారు. బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దాస్రు నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య, నేనావత్ రాంబాబు, ఎంపిపిలు మాధవరం సునీతజనార్ధన్‌రావు, వంగాల ప్రతాప్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు, వెలుగూరి వల్లపురెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్లు శ్రీనివాస్‌రావు, నాగార్జునరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ ముచ్చర్ల ఏడు కొండలు యాదవ్, నాయిని రవీందర్ రెడ్డి, గంధం సురేష్, ఎలిమినేటి సాయి, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# మూడేళ్లలో రూ.3500 కోట్ల అభివృద్ధి పనులు

## - బడుగు, బలహీనవర్గాల అబివృద్ధే ధ్యేయం - బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

*గరిడేపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

గడిచిన మూడేళ్లలో రూ.3500 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని ఎమె ్మల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని కీతవారిగూడెంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయనపాల్గొని మాట్లాడారు. గ్రామంలో ఏరా ్పటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజల కోసం పని చేసే పార్టీ అని అందుకోసం ఆత్మీయ సభలు ఏర్పాటు చేసి నాయకులు, ప్రజలు చేరువగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రానున్న 4నెలల్లో పూర్తిస్థాయి పనులు ప్రారంభం అవుతాయనా ్నరు. రాష్ట్రంలో కాళేశ్వరం తర్వాత అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పనులు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రారంభం అవుతాయన్నారు. ముక్త్యాల జాన్‌పాడ్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో రూ.1900కోట్లతో అత్యాధుని గేట్లు, లైనింగ్ పనులు రూ.700కోట్లతో చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ లిఫ్ట్ ఆవశ్యకత గురించి




చెబితే వెంటనే నిధులు మంజూరు చేశారని నిన్నటి నుండే పనులు ప్రారంభం అయ్యాయన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఆత్మీయ సభ కార్యక్రమానికి గరిడేపల్లి మండల ప్రజాప్రతినిధులు, పెద్దలు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఊరూరా బలగం సినిమాప్రదర్శన

*చింతపల్లి,7ఏప్రిల్ , ప్రభాతవార్త:*



చనిపోయిన వ్యక్తి స్వర్గం చేరాలంటే కుటుంబ సభ్యులంతా ఒకటిగా ఉండాలని బలగం సినిమాలో డైరెక్టర్ వేణు చూపించడంతో ప్రతి ఊరిలో ఒక పండగలా బలగం సినిమాను ప్రదర్శిస్తున్నారు. మండల కేంద్రంలో సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కోట వద్ద బలగం సినిమాను ప్రదర్శించారు. అదేవిదంగా గ్రామంలోని బిసి కాలనీలో కూడా ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల నాయకులు గ్రామ ప్రజలకు సినిమా చూపిస్తే కొంత మార్పు వస్తుందని ఈ సినిమా ప్రదర్శిస్తున్నారు. మున్ముందు కూడా ప్రతి గ్రామంలో తప్పకుండా ప్రదర్శించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామంలోని పెద్దలు, వృధ్దులు, పిల్లలు, మహిళలు అంతా ఒకచోట కూర్చుని సినిమాను తిలకిస్తున్నారు.గ్రామాలలో పెద్ద పెద్ద స్క్రీన్‌లపై ప్రదర్శిస్తున్న బలగం సినిమాను ఊర్లోని వారంతా ఒక్కచోట చేరి తిలకిస్తున్నారంటే బలగం ప్రజల్లో ఎంత బలంగా నాటుకుందో అర్థం అవుతోంది.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శు క్రవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు



చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు ్యలు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు